# మార్టిన్ లూథర్

## జీవిత చరిత్ర




"...ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి" మత్తయి 10:8

ఉచిత పంపిణికి మాత్రమే

FOR FREE DISTRIBUTION ONLY

# మార్టిన్ లూథర్

ప్రతి మనిషికీ ఒక కథ ఉంటుంది. ప్రతి సంఘానికి ఒక చరిత్ర ఉంటుంది. ఆ చరిత్రను రాసేవాళ్లు కొందరైతే దాన్ని తిరగరాసేవాళ్ళు మరికొందరు. కాని ఆ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోగల వ్యక్తులు బహు కొద్దిమంది మాత్రమే. క్రైస్తవ సంఘ చరిత్రలో చిరస్మరణీయుడు మార్టిన్ లూథర్.

16వ శతాబ్దారంభములో ఒక క్రైస్తవ మతములో సాధారణమైన సాధువుగా నుండి, ఆనాటి మత గురువుల అక్రమాలపై సమరశంఖాన్ని పూరించి, వారి ఆగడాలను అరికట్టి సంఘ చరిత్రలో పెను మార్పులు తెచ్చిన వ్యక్తి మార్టిన్ లూథర్.

నేటి క్రైస్తవులు యింతటి వెలుగును పొంది, యింత గొప్ప స్వాతంత్ర్యాన్ని అనుభవించగలుగుచున్నారంటే అది మార్టిన్ లూథర్ యొక్క కృషి ఫలితమే.

కాని ఈ పోరాటములో ఆయన ఎన్ని శ్రమలను, ఎన్ని యిబ్బందులను, ఎన్నిమరణాపాయములను ఎదుర్కొని సంస్కరణోద్యమాన్ని విజయపథం వైపు నడిపించాడో ఈ పుస్తకములో విపులముగా చదువగలరు.

# విషయసూచిక


1. గొప్ప సంఘసంస్కరణ కర్త మార్టిన్ లూథర్. 5

2. ఆశ్రమములో మార్టిన్ 8

3. లూథర్ - అక్టోబర్ 31 క్రీ.శ.1517. 11

4. పోరాటములో లూథర్. 14

5. వార్మ్స నందు లూథర్. 17

6. వార్ట్‌బర్గ్‌లో లూథర్. 20

7. సంస్కరణ కొనసాగెను కాని ప్రమాదములు చెలరేగెను. 23

8. లూథర్ - అంతము వరకు కష్టపడి పనిచేసెను. 26

9. మహా మతోపదేశం 29

# 1. గొప్ప సంఘసంస్కరణ కర్త మార్టిన్ లూథర్.



లూథర్ గొప్ప సంఘ సంస్కరణోద్యమ కారుడా? అవును. సంఘ సంస్కరణ ఉద్యమమునకు ప్రాముఖ్యమైన పునాది వేయుటకు ప్రభువు ఆయనను వాడుకొనెను. లూథర్ తనను గూర్చి తాను ఎలా భావించెను? ఆయన మరణమునకు ఓ కాగితమందు "మేము నిశ్చయముగా భిక్షకులము" అను మాటలు కనబడెను.

భిక్షగానికి తనదంటూ ఏదీ ఉండదు, తన అవసరతలనిమిత్తమై ఆయన ఇతరులపై పూర్తిగా ఆధారపడును.

మార్టిన్ లూథర్‌కు తన అనుదిన జీవితములో ప్రభువు అవసరమాయెను. దేవుని సేవకుడు, సంఘసంస్కరణకర్త అలాగేయుండును.....!

మార్టిన్ క్రీ.శ. 1483 సం॥లో జర్మన్‌నందలి ఏసెల్‌బెన్ అను అందమైన గ్రామములో జన్మించెను. ఆయన శిశువుగా ఉన్నపుడే మతగురువు ద్వారా లూథర్‌కు బాప్తిస్మమీయబడెను. శిశువులుగా నున్నపుడు చనిపోతే వారు పరలోకము వెళ్ళుదురు. ఆయన లోకములో ప్రవేశించినప్పుడు నీటి బాప్తిస్మము శిశువు పాపములను కడిగివేయును. దీనిని సంఘము బోధించును. ఇటువంటి సంఘ తప్పులద్వారా సామాన్యప్రజలు పెడత్రోవపెట్టబడుచున్నారు.

మార్టిన్ ఏడు సంవత్సరముల వయసుగలవాడైయున్నపుడు చదువుట వ్రాయుట నేర్చుకొనుటకు పాఠశాలకు వెళ్ళెను. త్వరలో ఆయన పది ఆజ్ఞలు, ప్రభువు నేర్పిన ప్రార్థన
మరియు అపొస్తలుల విశ్వాసపు ఒప్పుకోలును కంఠస్థముచేసెను.

సంఘ గాయక బృందములో ఆయన చేరెను. మార్టిన్‌కు చక్కటి స్వరముండి పాడుటకు చాలా ఇష్టపడేవాడు.

ఆయన పద్నాలుగేండ్ల వయసుగలవాడై యున్నపుడు మగ్దిబర్గ్‌లోని పాఠశాలకు వెళ్ళి రోమన్ క్యాథలిక్ బోధలను నేర్చుకొనెను. ఆయన ఆక్కడ ఉంటుండగా పాఠశాలయందలి గ్రంథాలయములో ఓ బైబిల్ ఉంటే దానిని చదువుతూ చాలా సమయముగడిపెను. ఆయన చక్కగా చదివే విద్యార్థి గనుక ఏసెల్‌బెన్ లోని పాఠశాలకు వెళ్ళెను. ఒక సంవత్సరము పిమ్మట సార్వత్రిక విద్యాలయములో పైచదువులనిమిత్తమై వెళ్ళెను.

చూడండి! మార్టిన్ మరియు ఆయన స్నేహితులు వీధులగుండా పాడుచూ వెళ్ళు చున్నారు! ఎవరైనా తలుపు తెరచి వారి పాటలకై కొంత డబ్బిత్తురని ఆశించిరి. వాస్తవమునకు మార్టిన్ మరియు తన మిత్రులు వారి ఆహారమును వారే చూచుకొనవలెను... కొన్ని నెలల పిమ్మట మనము తరచుగా మార్టిన్ కాట్టాస్ ఇంట వద్దగాని లేదా షాల్బె ఇంటి వద్దగాని కనిపించేవాడు. వీరు సంగీత రసజ్ఞులు మరియు మార్టిన్ సంగీతమును ఆనందించేవాడు. ఆయన తంత్రిల వాయిద్యము వాయించేవాడు. రెండు సంవత్సరముల పిదప న్యాయశాస్త్రమును చదువుటకు ఉపయోగపడు ప్రవేశిక/ సిద్ధ పాటు కోర్స్ చదివెను. తరువాత ఆయన న్యాయాధిపతి లేక న్యాయవాది కావచ్చును. మార్టిన్ ఇది చేయవలెనని తన తండ్రి ఆశగలవాడై ఈవిషయమై ఓ కౌంట్‌తో మాట్లాడెను (కౌంట్=ఐరోపాలోని ఉన్నత వంశీయుడు). లూథర్ తండ్రి తనకుమారుని విషయమై గర్వపడెను.

ఇతర నాలుగువందలమంది విద్యార్థులతో మార్టిన్ విశ్వవిద్యాలయమునందు తన కోర్స్‌ను ప్రారంభించెను. ఎర్‌ఫర్ట్‌లోని విశ్వవిద్యాలయము తన ఇంటనుండి దాదాపు నాలుగువందల కిలోమీటర్ల దూరములో ఉండెను, కనీసము మూడు దినముల నడక ప్రయాణము పట్టేంత దూరముండెను గనుక ఆయన ఎర్‌ఫర్ట్‌లో నుండుటకు వెళ్ళెను.

రోమన్ క్యాథలిక్ విశ్వాసమును గూర్చి తన లెక్చరర్స్‌తో మాట్లాడినప్పుడు బైబిల్ ఉన్నవాటికి భిన్నముగా వారు సమాధాపమివ్వటం లూథర్ గమనించెను. ఎర్‌ఫర్ట్‌నందునూ విశ్వవిద్యాలయములో బైబిల్‌ను చదువుటలో ఎక్కువసమయము గడిపెను. ప్రత్యేకముగా హన్నా మరియు సమూయేలు కథ ఆయనపై లోతైన ప్రభావమును కలిగించెను. మార్టిన్ లోతుగా ఆలోచించువాడు. ఆయన మరణమును గూర్చి చాలా

ఆలోచించేవాడు. నిశ్చయముగా పరలోకము వెళ్ళుటకై ఆయన చేయగలిగినన్ని మంచి క్రియలు చేయుటకు నిర్ణయించుకొనెను. ఇంటిలోనూ సంఘమందునూ ఆయనకు ఇలాగే నేర్పబడెను. నాలుగు సంవత్సరములు చదువు పిమ్మట మార్థిన్ చక్కటి మార్కులతో ఉత్తీర్ణుడాయెను. ఇప్పుడు ఆయన న్యాయవాద శాస్త్రం చదువుటకు వెళ్ళవచ్చును. మరొకసారి ఆయన తనతల్లిదండ్రులు నివసించు మాన్స్‌ఫెల్డ్‌నుండి ఎర్‌ఫర్ట్‌కు ప్రయాణమాయెను. ఆకాశము నల్లబడెను, చీకటికమ్మెను. వచ్చే గాలివాన నుండి తప్పించుకొనుటకై తన గ్రామమునకు మార్టిన్ పరుగు పరుగునవచ్చెను. కాని సమయానికి చేరుకోలేక పోయెను. బలమైన గాలి, భయంకరమైన మెరుపులు, గాలివాన ఘోరముగా వస్తుందేమో అన్నంతగా... చాలా భయపడి, ముందుకు వెళ్ళెను గాని తన పాదముల దగ్గర భయంకరమైన మెరుపు వచ్చి అతనిని భూమిపై పడవేయబడెను.

“సెయింట్ ఆన్నీ సహాయము చేయుము నేను ఓ సన్యాసినవుతాను” అని మార్టిన్ భయముతో అరిచెను.

గాలివాన తగ్గెను. మార్టిన్ వణకుతూనే నుంచొని తన ప్రయాణమును మళ్ళీ కొనసాగించెను. ఇప్పుడు ఆన్నీతో చేసిన మ్రొక్కుబడి నెరవేర్చాలి. (రోమన్ క్యాథలిక్ సాంప్రదాయము ప్రకారము ఆన్నీ మరియ తల్లి). నిశ్చయముగా మార్టిన్ ఆన్నీకి చేసిన వాగ్దానమును దేవుడు వినెను. ఇప్పుడు ఆయన తన మ్రొక్కుబడి చెల్లించాలి.

లూథర్ తండ్రి తన కుమారుడు చేయ బోవు సంగతిని విని చాలా కోపపడెను. మార్టిన్ స్నేహితులు ఆయనను అలా చేయకుండా ఆపే ప్రయత్నము చెసిరి.

# 2. ఆశ్రమములో మార్టిన్

జూలై మాసము వేసవికాలములో ఓ చక్కటి దినమున ఎర్ఫర్ట్‌కు సమీపమున ఉన్న కఠిన అగస్టీనియన్ ఆశ్రమము పెద్ద తలుపు ఎవరో తట్టిన శబ్దం. మార్టిన్ ఆ



భవనమునందు ప్రవేశించెను, ఆ తలుపులు నెమ్మదిగా తెరచు కొనెను... తన చిన్న గదిలో ఒక చిన్న కిటికి వుండెను దాని ద్వారా కాస్త వెలుతురు వచ్చుచుండెను. తన గదిలో ఒక టేబుల్, కుర్చీ మరియు పడుకొనుటకు ఒక చెక్క బెంచ్ ఉండెను. ఆశ్రమములో మొదటి పండ్రెండు మాసములు మార్టిన్‌కు చాలా కష్టముగానుండెను. తాను ఆశ్రమనిబంధనలకు అన్నివిషయంములలో లోబడియుందునని ప్రతిజ్ఞ చేసెను. ఓ చక్కటి బైబిల్‌కూడా ఆయనకివ్వబడెను. మార్టిన్ తప్పక బైబిల్‌ను క్షుణ్ణముగా చదువనైయున్నాడు... తాను ఏదో కష్టపడుతున్నాడని గాక, ఆశ్రమ నిబంధనలకు తట్టుకొలేక కాదు గాని బైబిల్ లోని సంగతులు చదువుతూ అసౌకర్యమునకు అశాంతికి గురియాయెను. ఆయన దేవునితో సమాధానపడే విధముగానుంటే ఆయన ఇంకా ఎంతైనా చేయుటకు సిద్ధముగానున్నాడు. అత్యున్నత అధికారముగల న్యాయాధిపతి... దేవునియెదుట ఆయన తప్పక అగుపించవలెను! మార్థిన్ ఎంతో పాపాత్ముడుగానున్నట్లు భావించెను!

కాని తన పాపములన్నియుా అధిగమించుటకు ఆయన ప్రయత్నించనైయున్నాడు. ఆయన నిద్ర లేక, సెయింట్స్‌ను వేడుకొంటూ ఎక్కువసమయము ప్రార్థనలో గడిపెను. తరచుగా ఉపవాసముంటూ మూడురోజులు ఆహారము ఒకమెతుకైననూ ముట్టకయుండెను. చలికాలములో,
కఠిక చలిలో దుప్పటి కూడా కప్పుకొనక రాత్రంతా ఆరుబయలులో పరుండేవాడు. మెలకువగా ఉండాలని రక్తము కారునంతగా తన శరీరమును బాదుకొనేవాడు. తరువాత పరిస్థితిని వివరిస్తూ "నేను చచ్చేంతగా నన్ను నేను హింసించుకొన్నాను" అని చెప్పెను.

ఒకానొక సందర్భములలో తన గదిలో మతి తప్పి పడిపోయెను. ఇతర సన్యాసులు ఆయనను గౌరవించిరి ఎందుకంటే మార్టిన్ కంటె పవిత్రులెవరు లేరనివారి భావన.

తరువాత తన జీవితములో తననుగూర్చి మార్టిన్ ఇలా చెప్పెను "తన స్వంత యోగ్యతల ఆధారముగా పరలోకము చేరిన సన్యాసులు ఎవరైన ఉంటే అదినేనే".

ఓ సంవత్సరము పిమ్మట క్రీ.శ.1507సం॥లో మతగురువుగా నియమింపబడెను. రోమన్ క్యాథలిక్ సంఘములో దేవుని సేవకుడాయెను. ఇప్పుడు ఆయన బలిపూజ జరుపుటకు అనుమతింపబడెను. మొదటి సారి జరుపుచుండగా ఆయన ఇంకనూ సమాధానపడని పరిశుద్ధ దేవుని యెదుట నిలువబడియున్నందున వణక సాగెను. విషయములు మార్టిన్‌కు మరింత కఠినమాయెను. దేవుని కృపను కోరునంతగా ప్రార్థనలో పోరాడెను గాని అది ఎక్కడనూ ఆయన కనుగొనలేక పోయెను. పాప ఒప్పుకోలు తన హృదయ శాంతిని అను గ్రహింపలేకపోయెను. తాను చేసిన శ్రేష్టమంచిక్రియలు కూడా పాపముచే కలుషితమైనవని ఆయన వాటిని గూర్చి బైబిల్‌లో చదివెను గనుక ఆ మంచి క్రియలు కూడా ఆయనకు సహాయపడకపోయెను.

అంతా సవ్యముగా చక్కగా సాగుతున్నదో లేదోయని తెలుసుకొనుటకై అగస్టీనియన్ ఆర్డర్ ఆశ్రమ అధికారి ఆశ్రమమును దర్శించుటకు వచ్చేవాడు. ఆయనపేరు వాన్ స్టాపిజ్. వాన్ స్టాపిజ్ మార్టిన్ లూథర్‌ను కలుసుకొనెను. లూథర్ తన పాపములను గూర్చి చెప్పెను. దేవుని ఎదుర్కొనుటకు ఎంత భయపడుతున్నాడో, దేవునితో సమాధానమునకై ఎలా అన్వేషిస్తున్నాడో అను ఈ రెండు సంగతులు ఆయనతో తెలిపెను. పాపములకై శ్రమపడిన క్రీస్తును సూచిస్తూ వాన్ స్టాపిజ్ లూథర్‌ను ఆదరించే ప్రయత్నము చేసెను. అధిక సయమయు బైబిల్ చదువుటయందు గడుపుమని ఆయన సలహానిచ్చెను. లూథర్ చాలా ప్రోత్సహింపబడెను గాని ఆయన కోరిన సహాయము వాన్ స్టాపిజ్ కూడా ఇవ్వలేకపోయెను.

వాన్ స్టాపిజ్ విటన్‌బర్గ్ నగరములోని విశ్వవిద్యాలయమునకు స్థాపికుడు. ఆయన ప్రొఫెసర్‌గా పనిచేయుచూ తనపనిలో సహాయము చేయు మరొకరి నిమిత్తమై ఆయన చూచుచుండెను. అప్పటికే పండితుడైన లూథర్‌ను గూర్చి ఆయన ఆలోచించెను.

క్రీ.శ.1512సం॥లో విటన్ బర్గ్ విశ్వవిద్యాలయములో లూథర్ ప్రొఫెసర్‌గా నియమితుడాయెను. విద్యార్థులకు ఉపన్యాసములిస్తూ సంఘమునందు బోధచేస్తూ ఆయన ఆశ్రమములో నివసింపసాగెను. ఆశ్రమములోని మేడగదిలో లూథర్ తన బైబిల్ చదువుతుండెను. ఆ అంశము పై తన విద్యార్థులకు ఉపన్యాసమిచ్చుచుండెను గనుక రోమీయులకు పౌలు వ్రాసిన పత్రికను అధ్యయనము చేయుచుండెను.

రోమా 1:17లో "నీతి" అను పదమును లూథర్ చదివెను. ఆయన ఆ పదమను చాలా సందర్భములలో గమనించెను. ఆయన దానిని ఓ ఘోరపదమనెను. ఆ పదము, తన పాపములన్నిటికై దేవుడు తనను తీవ్రముగా శిక్షించును. ఆయన నీతిమంతుడైన న్యాయాధిపతి అని అర్థమిచ్చెను గనుక లూథర్ ఆ పదమును ద్వేషించెనని తరువాత చెప్పును.

బహుశ "నీతి" యను ఆ పదమునకు మరొక అర్థమున్నదేమో! ఇక్కడ "నీతి" యను పదమునకు పౌలు భావమేమి? అకస్మాతుగా సత్యము లూథర్‌పై ప్రకాశించెను. దానికర్థము క్రీస్తు నీతి! ఆయన శ్రమ మరియు మరణము ద్వారా క్రీస్తు ఆ నీతిని సంపాదించెను. ఆ నీతినే ఆయన పాపులకిచ్చును. ఈ నీతి ద్వారానే వారి పాపములన్నిటికై వారు క్షమాపణను పొందుకొనవచ్చును!

విశ్వాసము ద్వారా ఇప్పుడు క్రీస్తు నీతిని లూథర్ స్వీకరిపవచ్చును, ఓ బిక్షకుని వలె దానిని ఉచితముగా పొందుకొనెను. అదంతయూ పరలోకమునుండి తనహృదయములోనికి ఓ కాంతి కిరణము ప్రసరించినట్లుగా ఉండెను. "నేను తిరిగి జన్మించినట్లు, తెరువబడిన పరదైసులో ప్రవేశించినట్లు" భావించితినని తరువాత లూథర్ చెప్పెను.

ఎట్టకేలకు లూథర్ తన హృదయమందు శాంతి కలిగియున్నాడు, కేవలం క్రీస్తు ఆధిక్యత మరియు నీతి ద్వారానే ఆయన దేవునితో సమాధానము కలిగియున్నాడు. అది దేవుని కృపాఫలమే, కేవలం దేవుని కృపాఫలితమే!

# 3. లూథర్ - అక్టోబర్ 31 క్రీ.శ.1517.



గంటలు మ్రోగుచుండగా ప్రజలు సమూహాములుగా దేవాలయమునకు వెళ్ళుచున్నారు. వెళ్ళగలిగిన వారందరు వెళు ృచున్నారు. "నేడే కొనండి" "రేపు ఆలస్యము కావచ్చును" అని వారు చెప్పుచున్నారు. సంఘములో బలిపీఠము ముందు ఓ ఎఱ్ఱని పెద్ద సిలువ ఉంచబడెను. దాని ప్రక్కనే డబ్బు సంచి..... టెజెల్ అను ఓ ప్రముఖుడైన సన్యాసి మాట్లాడుట ప్రారంభించెను. దేవుడు పాపులను ఎంత ఘోరముగా శిక్షిస్తాడు అను సంగతి ఆయన ప్రజలకు వివరించుచుండెను. "కాని ఇప్పుడైతే" పాపక్షమాపణ పత్రములు అమ్మబడుచున్నవి అవి మీ పాపమంతటికిని సరిపోవును. పోప్ ద్వారా మీ పాపములన్నియూ క్షమింపబడినవని వ్రాయబడిన ఓ కాగితమును మీరు పొందుకొందురు. పాపక్షమ పత్రములు పరలోకద్వారము తెరచును! నీవు భవిష్యత్‌లో జరిగింపబోవు పాపముల కొరకు కూడా పాపక్షమ పత్రమును కొనవచ్చును. మృతులైన మీబంధువుల నిమిత్తమై మారు పాపక్షమ పత్రములనుకొంటే వారు నరకమునుండి నేరుగా పరలోకము వెళ్ళవచ్చును" టెజెల్ దీనిని వ్యాపారబద్ధము చేసెను. విషయమంత ఏమిటంటే డబ్బు. రోమ్‌లో పోప్ ఓ మాహాదేవాలయమును కట్టదలచెను.

టెజెల్‌చే వేలకొలది ప్రజలు ఎలా మోసపుచ్చబడుతున్నారో వినెను. ప్రజలు ఆయనయొద్ద పాపములు ఒప్పుకుని వాటి విషయమై పశ్చాత్తాపపడుటకు ఎలా నిరాకరిస్తున్నారో వినెను. మేము టెజెల్ నొద్ద పాపక్షమ పత్రములను కొన్నాము మేము పశ్చాత్తాప పడనవసరములేదనిరి ప్రజలు. మేము మాపాపములను సురక్షితము నిరభ్యంతరముగా కొనసాగింపవచ్చును. వారు ఇక ఏమాత్రమును వారి పాపముల విషయమై విచారపడుట లేదు.

ఇట్టి వ్యవహారము విషయమై లూథర్ చాలా కలతనొందెను. అది అక్టోబర్ 31, క్రీ.శ.1517. లూథర్ మరియు తన అసిస్టెంట్ విటెన్‌బర్గ్‌నందలి కాజ్‌లో చర్చ్‌వైపు నడచుచున్నారు. ఓ పొడువైన కాగితపుచుట్ట, మేకులు సుత్తె తీసుకొనివారు వెళు ృచున్నారు. దేవాలయపు ద్వారముపై కొన్ని దెబ్బలు సుత్తెలో వేస్తే ఆ కాగితపుచుట్ట సురక్షితముగానుండును. ఆ వాక్యములను థీసిస్ అందురు. (పరిశోధనా వ్యాసము). అందులో పాపక్షమ పత్రపు అమ్మకము మరియు సంఘమందలి తప్పిదములు వ్రాయబడియుండెను. అందులోని పండితులతో చర్చింపనుద్దేశింపబడెను గనుక అవి లాటిన్‌లో వ్రాయబడెను. పండితులు దానిని చదువగలిగెదరు.

నిజముగా దీనినే లూథర్ చేయగోరెను. కాని ప్రభువైతే తన వాక్యము ద్వారా ప్రజలకు రక్షణమార్గము తెలుపగోరెను. విటన్‌బర్గ్‌లో లూథర్ చేసినది ఇట్టి ప్రక్రియను ప్రారంభించెను. అందుకే అక్టోబర్ 31. క్రీ.శ.1517 సంఘ సంస్కరణోద్యమ "జన్మదినముగా" ఎంచబడెను.

విషయమును ముందుగా జాగ్రత్తగా పరిశీలించకుండానే లూథర్ వెళ్ళి థీసిస్ (పరిశోధనా వ్యాసమును) దిగగొట్టలేదు. "దేవుడు నాతో ఉండులాగున అన్నిటికంటే మొదట దేవుని ఎదుట నేను సాగిలపడితిని" అని తనను గూర్చి లూథర్ చెప్పెను. ఆ ద్వారమునొద్దకు అనేక విద్యార్థులువచ్చి థీసిస్‌ను చదువనారంభించిరి. ముద్రణాలయమునకు తీసికొనిపోవుటకు వారు జర్మన్ భాషలోనికి అనువదించిరి, నకలు చేసిరి. (ముద్రణ అప్పటికే కనుగొనబడియుండెను). ముద్రణ ద్వారా వేలకొలది ప్రజలు లూథర్ థీసిస్‌ను చదివిరి. మరియు ఖచ్చితముగా ఇదే జరిగెను. గ్రామములతో పట్టణములలో సర్వత్రా ప్రజలు తొంబైఐదు థీసిస్‌లను చదువనైనా చదువుతున్నారు లేదా బిగ్గరగా ఒకరు చదువుతుంటే విననైనా వింటున్నారు. ఈ థీసిస్ ఇతర దేశములకునూ చేరెను. "దూతలు అంతటా వ్యాపించిరి" అన్నట్లుండెనని కొందరనిరి.

ఈ థీసిస్‌లో ఏమున్నది? అంశములో... "సత్యముపట్ల నిజమైన యథార్థమైన ప్రేమగలిగి దానిని మన ప్రభువైన యేసు క్రీస్తు నామములో వెలుగులోనికి తెచ్చుచున్నాము."

అందులోని కొన్ని వాక్యములు.

1. డబ్బుపెట్టెలో నాణెము పడగానే నరకమునుండి పరలోకమునకు ఆత్మ ఎగిరిపోవుట కేవలము మానవ ఊహ.

2. శిక్షనుండి తప్పించి రక్షణను దయచేయునని పోప్ జారీ చేసిన పాపక్షమ పత్రములను అమ్మువారు, దాని బోధించువారు పొరబడిరి.

3. తన పాపములవిషయమై నిజముగా విచారపడు ప్రతి క్రైస్తవుని దోషము పోప్ పాపక్షమా పత్రము లేకయే తొలగింపబడును!

సంఘముయొక్క నిజ ధననిధి దేవునికృపా పరిశుద్ధ సువార్త. లూథర్ చిన్న పుస్తకములను మరియు కరపత్రములను వ్రాసెను. మనము వాటిని చదివినపుడు ప్రజలెలామోసపోయారో గ్రహింపవచ్చును. వారు చదివినపుడు మరియకు, ఆయా సెయింట్స్‌కు చేయు ప్రార్థనలు వట్టివే గ్రహింతురు. క్రీస్తు యోగ్యతల ద్వారానే పాపులు రక్షింపబడుదురు. సోల గ్రేషియా –కేవలము దేవుని కృప!

ఆకలిగొన్నవారు ఆహారముకై తహతహలాడినట్లు వేలకొది ప్రజలు ఈ పుస్తకములను తీసికొని చదువగోరిరి. ఈ విధముగా ప్రభువు అనేక ప్రజల అందకార హృదయములలో తన వాక్యపు వెలుగును ప్రసంసింపజేసెను. దేవుని వాక్యముద్వారా పరిశుద్ధాత్ముడు వేల ఆత్మలలో విశ్వాసమును ఎదుగ.ఏసెను. అసంఖ్యా కరమైన ప్రజలు మార్పు నొంది దేవునియందు విశ్వాసముంచిరి!

సంఘసంస్కరణోద్యమము అనేక ప్రజల హృదయమలలో ప్రారంభమాయెను. ఇది సర్వ శక్తిమంతుడగు దేవుని కార్యము. సోలిడియోగ్లోరియా. దేవునికి మహిమ!

# 4. పోరాటములో లూథర్.

ప్రభువు పనిచేయు చోట సాతానుకూడా పనిచేయును. తత్ఫలితముగా కలుగు పోరాటము తీవ్రముగానుండును. పాపక్షమా పత్రములను అమ్ము టెట్జెల్ కోపోద్రికుడాయెను. "మూడువారములలోగా నేను ఆ దుర్బోధకుని అగ్నిమంటలలో వేయుదును'' అని ఆయన పలికెను. విటెన్‌బర్గ్‌లో జరిగిన దానిని రోమ్ వారు కూడా వినిరి. మొదట పోప్ పరిస్థితిని గూర్చి వినినపుడు ఆయన నవ్వెను. "సన్యాసులు వారు త్రాగినపుడు పోట్లాడుకొంటారు, పరిస్థితులు వాటంతట అవే సర్దుకుంటాయి" అని ఆమన చెప్పెను.



లూథర్‌నుండి పోప్ ఉత్తరము అందుకున్నపుడు అంతయూ మానిపోయెను, పరిస్థితి అంత సుళువుగా సర్దుకోదని పోప్ గ్రహించెను. పాపుల రక్షణను గూర్చిన రెఫరెన్స్‌లను బైబిల్‌నందు చూపుతూ, టెట్జెల్ అమ్ము పాపక్షమ పత్రములను గూర్చి లూథర్ ఆయనకు వ్రాసెను. తొంబైఐదు పరిశోధనశాస్త్ర అర్థమునుకూడా వివరించెను. ఆ ఉత్తరము చాలా మర్యాద, గౌరవముతో కూడినదైయుండెను. లూథర్ ఇంకనూ పోప్‌ను గౌరవిస్తూ ఆయనను "పరిశుద్ధ తండ్రి" అని పలిచెను.

పోప్ కోపించెను ఆరు రోజులలోగా న్యాయస్థానము ఎదుట హాజరు కావలెనని లూథర్ ఆదేశింపబడెను. మత సంగతులను విచారించు సభ (ఇంక్విజిషన్) ఎదుట ఆయన హాజరుకావలసి వచ్చెను. లూథర్ తన రచనలన్నిటిని వెనక్కి తీసికొనవలెనని కాజిటన్ లను కార్డినల్‌ను పోప్ పంపెను. బైబిల్‌నుండి అది తప్పు అని నిరూపించినపుడే అలా చేతునని లూథర్ నిర్ణయించుకొనెను. కాజిటన్ లూథర్‌ను "మృగము" అని పిలిచెను, ఆమన తన రచనలను వెనక్కి తీసి కొమ్మని కోరలేదు మరియు ఆయనతో మాట్లాడుటకు నిరాకరించెను. తరువార పోప్ ఓ ప్రముఖుడైన ఉన్నత వంశీయుని (చాంబర్లిన్) విలన్‌బర్గ్‌కు పంపెను. "చిన్ని సన్యాసిని" బహిష్కరింతునని ఆయన

బయటపెట్టెను. ఈ వ్యక్తి, చక్కటి పదములలో సమస్యను పరిష్కరించే ప్రయత్నము చేసెను గాని ప్రమత్నము ఫలించలేదు.

ఇప్పుడు ప్రసిద్ధిగాంచిన పండితుడైన డాక్టర్ ఎక్క్ లూథర్ నొద్ధకు వెళ్ళి మాటాడెను ఎక్స్ చాలా తెలివైనవాడైయుండి తన్నుతాను చక్కగా వ్యక్తము చేసికొనగలవాడు, అయినను ఆయన లూథర్‌ను ఓడింపలేకపోయెను. లూథర్ సమస్తమును బైబిల్ నుండి నిరూప్పిఎను. పోప్, నేర్పరులు మరియు గుమస్తాలు తప్పుచేయుదురని ఆయన చెప్పెను. మనకు సత్యము నేర్పునది కేవలము దేవుని వాక్యమే; అధికారముగలది కేవలము దేవుని వాక్యమే. సోల స్క్రిప్చురా – కేవలము దేవుని వాక్యమే! ఎక్క్‌కు చాలా కోపము వచ్చెను. ఆయన లూథర్‌ను అన్యుడు మరియు సుంకరియని పిలిచెను. పోప్ లూథర్‌ను బహిష్కరించెను. ఆయనను సంఘమునుండి తొలగించి, శాపగ్రస్తునిగా ప్రకటించిరి!

నలభైయొక్క దయ్యపుబోధల విషయమై లూథర్‌ను నిందిస్తూ పోప్ ఓ అధికార ప్రకటన (బుల్) జారీ చేసెను. ప్రతిచోట ప్రతియొక్కరు లూథర్‌ను బహిష్కరించేలా చేసెను. ఆయన ఎంతటి ప్రమాదకర దుర్బోధకుడో ప్రతియొక్కరు తెలిసికొనవలెనని కోరిరి. ఆయన గ్రంథములన్నియూ కాల్చివేయబడవలెను. ఎవరునూ ఆయనను చేర్చుకొనకూడదు. లూథర్‌కు ఎక్కడ కూడాను సురక్షిత స్థలము లేకుండా చేయుటకై లూథర్‌ను బహిష్కరిచుమని శక్తిమంతుడైన జర్మన్ చక్రవర్తి కోరబడెను. అందరు ఆయనను చంపేహక్కు కలిగియున్నారు. క్రీ.శ.1520సం॥లో సోమవారం ఉదయాన విట్టెన్‌బర్గ్ పట్టణమునకు వెలుపల కట్టెలు పేర్చబడియుండెను. లూథర్ యొక్క విద్యార్థులు, సార్వత్రిక విద్యాలయపు ఆచార్యులు, ఇతర ప్రజలు కట్టెల కుప్ప చుట్టూ సమకూడిరి.

లూథర్ తన అనుదిన ఆశ్రమ వస్త్రములను ధరించుకొని కట్టెల కుప్ప చెంతకు వచ్చుచుండెను. లూథర్ రోమన్ క్యాథలిక్ కేనన్ చట్టమును ఒక చేత మరొకచేత పోప్ ఆజ్ఞను పట్టుకొనియుండెను. మంటలు ఆకాశమునకెగసెను. కీలక క్షణము వచ్చెను! లూథర్ కొన్ని అడుగులు ముందుకు వేసెను. మంట దగ్గరకు వచ్చెను. ఆయన కేనన్ చట్ట గ్రంథమును, పోప్ ఆజ్ఞా పత్రమును లూథర్ మంటలలో విసిరివేసెను. "మీరు దేవుని సత్రమును పాడు చేసిరి గనుక దేవుడు మిమ్ము మంటలలో పాడుచేయును",

అని తన వణికే స్వరముతో అరిచెను. విద్యార్థులు మరియు ఆచార్యులు "ఆమేన్" అని చెప్పిరి. దీని చేయుటద్వారా లూథర్ తాను పెరిగి ప్రేమించి ఎదిగిన తాను కాపరత్వము చేసిన సంఘమునుండి మేలుకై విడిచిపోయెను.

"నేను నిన్న చేసినది ప్రజలను నిత్యనాశనమునుండి రక్షించుటకే" అని తన విద్యార్థులతో మరుసటిరోజు చెప్పెను. దీని నిమిత్తమై "నేను జీవించినంతకాలము దేవుని వాక్య సత్యమును ప్రకటింతును" అని చెప్పెను. "దేవుని వాక్య సత్యమేమనగా ఒక వ్యక్తి క్రీస్తు నందలి విశ్వాసము ద్వారా మాత్రమే రక్షింపబడును. సోలాఫిడే–విశ్వాసము మాత్రమే. "నరకమా లేక హతసాక్షియగుటయా" అను ఎన్నిక మీరు చేయవలెనని తన విద్యార్థులతో చెప్పెను. మీరు రోమన్ క్యాథలిక్ మతమునందు కొనసాగితే నశించి నరకమునకు వెళ్ళుదురని లూథర్ భావము. మీరు ఆ బోధను విశ్వసింపనట్లయితే మీరు హతసాక్షిగా మరణించుటకు సిద్ధపడవలెనని చెప్పెను. లూథర్ పరిస్థిని పూర్తిగా ఎరిగియుండెను. శత్రువులు "గర్జించు సింహము" వలె దాడి చేయనైయున్నారు!.

# 5. వార్మ్సు నందు లూథర్.



చార్లెస్‌జ ఇరవై ఒక్క సంవత్సరములు వయసుగలవాడైనా చాలా శక్తివంతమైన పరిపాలకునిగానుండెను. ఆయన రోమా మాహానగరమునకు చక్రవర్తియైయుండి స్పెయిన్ మరియు దిగువ ప్రాంతములను ఏలుచుండెను.

ఆ ప్రాంతమునందు అలజడి చెలరేగెను. అదంతయూ మతసంబంధమైనదని చార్లెస్‌కు తెలుపబడెను. తన రాజ్యములో ఒకేఒక్క మతమునకు స్థానమున్నందున తప్పక ఆయన ఈ అలజడి విషయమై చర్యతీసుకొనెను. ఈ సామ్రాజ్యమునందు దుర్బోధలకు తావులేదు. ఆరోజులలో లూథర్ మరియు బైబిల్ సంబంధ బోధలు దాని ప్రచారము చేయువారు దుర్బోధకులుగా, వారి బోధలు దుర్బోధలుగా ఎంచబడెను.

లూథర్‌కు చాలా స్నేహితులున్నందున, వారిలో కొందరు ప్రముఖులు గనుక ఈ పరిస్థితిని అంత సులువుగా చూస్తూ ఊరుకోరు. అట్టివారితో జ్ఞానియైన ఫ్రెడ్రిక్, లూథర్ నివసించు స్థలమైన సాక్సని అను ప్రాంతమునకు ఆయన ఎలక్టర్‌గా నుండెను. జర్మన్ దేశములో చాలా రాష్ట్రములుండెను. ఆ ప్రతిరాష్ట్రము యువరాజులచే పాలింపబడుచుండెను. యువరాజులందరు కలసి చక్రవర్తిని ఎన్నుకొందురు, అందుకేవారిని ఎలక్టర్స్ (ఎన్నుకొనువారు) అని పిలువబడిరి. ఈ "గజ్జి గొఱ్ఱె" "దుర్బోధకుడు" చెఱలో వేయబడాలి అని డా॥ఎక్క్ చక్రవర్తిని కోరెను. లూథర్‌తో చర్చ జరగాలని అందులో తానునూ ఉండాలని చార్లెస్‌కోరెను.

క్రీ.శ.1521లో వార్మ్సు నందు డైయట్ జరిగెను. డైయట్ అనగా లది యువరాజులందరితో కూడిన ఓ ప్రాముఖ్య సమావేశము. రోమన్ క్యాథలిక్ మతదురువులలొనుండి ముఖ్యమైవారునూ అందులో పాల్గొందురు.

లూథర్ హాజరుకావలెనని ఆదేశింపబడెను. చక్రవర్తినుండి భద్రత సంబంధమైన హామీ లభించకపోయిననూ వెళ్ళమని ఆయన స్నేహితులు లూథర్‌కు సలహానిచ్చిరి. ఏదిఏమైనా వార్మ్స్ అను స్థలమునకు వెళ్ళెను. "ఇంటి కప్పుపై పెంకులు ఉన్నట్లుగా అన్నిదయ్యములున్ననూ నేను వెళ్ళుదును. ఇది దేవుని చిత్తము . నేను అక్కడికి వెళు ళ్ళుదును" అనెను.

వేల మంది ప్రజలు ఆయనకై కేరింతలు కొడుతూ వీడ్కోలు పలికిరి. ఆయన అక్కడ చేరుకొన్నపుడు అక్కడ కూడా చాలా మంది ఆయనకు ఆహ్వానము పలికిరి. లూథర్ నగరమందు ప్రవేశించెననుటకు సూచనగా అందరు వినేలాగున మేళతాళ వాయిద్యములు మ్రోగెను. లూథర్ స్నేహితుడు జ్ఞానియైన ఫ్రెడ్రిక్ ఇట్టి మహా ఆహ్వానమును ఏర్పాటు చేసెను.

మరుసటి దినమున జనసంద్రమైన హాల్‌లో లూథర్ నిలువబడెను. ఆయన ఓ సాధారణ సన్యాసిగా నుంటూ దట్టమైన రంగు వస్త్రము ధరించుకొని యుండెను. ఆయన చుట్టూ రాజవైభోగము, అంతఃపుర అలంకరణ ఉండెను. చక్రవర్తి, తెల్లని ఘనమైన దుస్తులు ధరించి సిహాసనముపై కూర్చుండెను. ఆయన ప్రక్కన దేహ సంరక్షకులుడిరి. ఆయన చుట్టూ యువరాజులు, బిషప్‌లు, కార్డినల్స్ ఎర్రని మరియు ఉదారంగు వస్త్రములు ధరించుకొని ఆయన ప్రక్కన కూర్చుండిరి.

లూథర్ వణకుచున్నాడు. చక్రవర్తి యెదుట నుంచున్నందున లూథర్ వణకుచున్నాడా? ఆయన మరియు చక్రవర్తి దేవుని ఎదుట నుంచున్నందున భయపడితినని లూథర్ తరువాత చెప్పెను. పందొమ్మిది గ్రంథములు టేబుల్‌పై ఉన్నవి. నీవు గ్రంథములు రచించావా అని చాన్సలర్ (చక్రవర్తి సలహాదారుడు) అడిగినప్పుడు అవును అని సమాధానమిచ్చెను. ఈ గ్రంథములలో వ్రాయబడిన వన్నియూ వెనక్కి తీసికొందువా అని లూథర్‌ను చాన్సలర్ అడిగెను.

ఈ ప్రశ్న దేవుని వాక్యము మరియు ఆత్మలకు సంబంధించినది మరొక్కసారి జాగ్రత్తగా పరిశీలించుటకొరకు సమయమీయమని లూథర్ కోరగా అంతయూ నిశ్శబ్దమాయెను.

చక్రవర్తి అంగీకరించెను. మరుసటి మధ్యాహ్నాము లూథర్ సభకు హాజరై

జవాబీయవలెను. తన జవాబునకు ఎంతో గొప్ప పర్యవసానములుండును గనుక అది గ్రహించి లూథర్ ఎంతో తీవ్రముగా ఆ సాయంత్రము ప్రభువునకు ప్రార్థించెను. జర్మన్ ప్రజలలో చాలామంది ఆయనను బలపరచిని. ఆయన వెనక్కి తీసికోనట్లైతే మతవిషయమై గొప్ప అసమ్మతి కలిగి రెండుగుంపులు ఏర్పడును. యుద్ధము సంభవించునా? హింస చెలరేగునా? తన సామ్రాజ్యమునందు ఒకే ఒక్కమతము అనగా రోమన్ క్యాథలిక్ మతమునే చక్రవర్తి కోరుకొనెను.

నీవు ఒక్కడవే సరియైనవ్యక్తివా, రోమన్ క్యాథలిక్ మతగురువులలోని పండితులందరు వ్యర్థమా? అని సాతాను అతన చెవులలో గుసగుసలాడి లూథర్‌ను బాధించెను.

"ఓ నా దేవా నేను చాలా బలహీనుడను, నేను నీయందు నమ్మికయుంచుచున్నాను. నీ కుమారుని పేరట నాకు సహాయముచేయుము. నీవేనా నాకోట, దుర్గము, నా ఆశ్రయము...."

అని లూథర్ ప్రార్థించెను. మరుసటిరోజు రాజభవనమందు లూథర్ హాజరైనపుడు దేవుడు తన హృదయమునందు సమాధానము మరియు ధైర్యమునను గ్రహించెను. "పోప్ మరియు సభలు పొరపడి తప్పిపోయిరి గనుక నేను వారిని నమ్మను కేవలము పరిశుద్ధ లేఖనముల సాక్షముద్వారా మాత్రమే నామనస్సు మార్చుకొనుటకై ప్రోద్భలము చేయబడెను" అని లూథర్ తన ఉపన్యాసమునిచ్చెను.

కాని అక్కడ ఉన్నవారందరు ఇ సంగతిని చర్చించుటకు ఇష్టపడలేదు. వారికి కావలసినదంతా ఒక్కటే "నీవు నీ నమ్మకము నిజముకాదని వెనక్కి తీసికొంటావా లేదా..." "నా మనసాక్షి దేవుని వాక్యముచే చెఅపట్టబడినందున నేను వెనక్కొ తీసికోలేను. గనుక దేవా నాకు సహాయము చేయుము, ఆమేన్"! అని లూథర్ జవాబీయగా నిశబ్దము నెలకొనెను.

కోపముతో ఆయన శత్రువులు పళ్ళు కొరికిరి. వారు ఓడింపబడిరి చక్రవర్తి మరియు ఆయన పరివారము సభను విడిచి వెళ్ళగా తానున్న స్థలమునకు తిరిగి తీసికొని పోబడెను. దేవుని వాక్య శక్తిచే ఆయన జయము నొందెను.

ఇంకనూ దేవుని సత్యము నిలుచును ఎందుకంటే ఆయన రాజ్యము శాశ్వత కాలముండును!

# 6. వార్ట్‌బర్గ్‌లో లూథర్.

వార్మ్స్ నగరమునుండి రెండు వాహనములు బయలుదేరుచున్నవి. ఆయన విటెన్‌బర్గ్‌నకు తిరుగు ప్రయాణము చేయుచుండగా ఆయన సహోదరుడు మరియు ఆయనయొక్క స్నేహితులు చాలామంది ఆయనను అనుసరించిరి. ఆయన సురక్షిత



ప్రయాణము కలిగియుండులాగున ఇరవై గుఱ్ఱపు రౌతులు లూథర్ వాహనములకు సమీపముగా వెళ్ళు లాగున చక్రవర్తి ఆజ్ఞాపించెను. రెండవ దినమున లూథర్ సైనికులను వెనక్కి పంపెను. వారు లేకయే ప్రయాణము కొనసాగించుటకు లూథర్ సంతసించెను. తరువాత అదే రోజున లూథర: వాహనము ప్రక్కదారిలో తిరిగి పడెను. సమీప గ్రామములోనున్న తన బంధువులను ఆయన దర్శింపగోరెను. మధ్యాహ్న సమయములో వారు గ్రామమునుండి తిరిగి మరియొకసారి బయలుదేరిరి, కాని ఇప్పుడు వారు సుదీర్ఘ, ఒంటరి, చీకటి అడవి గుండా ప్రయాణింపవలెను. అకస్మాతుగా రోడ్డు ప్రక్కన పొదలలోనుండి ఓ పెద్ద శబ్దము కొమ్మల చప్పుడు వినపడెను. ఆయుధములు గల ఐదుగురు లూథర్ వాహనములోనికి దూకి ఆయనను బయటకు లాగిరి! ఆయన అనుచరులు పారి పోయిరి. లూథర్‌ను దాడి చేసినవారు మరింత దట్టమైన అడవిలోనికి లాక్కొని వారి గుఱ్ఱములునుంచున్న స్థలము దగ్గరికి తీసికొని పోయిరి. లూథర్‌ను గుఱ్ఱముపై ఉంచి ముందుకు కొనసాగించిరి. గంటల తరబడి వారు ముందుకు ప్రయాణించిరి.

తుదకు వారి వాహనము ఓ ఎత్తైన దట్టమైన కొండను చేరుకొనెను. కొండమీద వార్ట్‌బర్ అనే ఓ కోట ఉండెను. చేరుకున్న వెంటనే లూథర్ ఓ బలమైన ద్వారముగుండా అదృశ్యమాయెను. తన స్నేహితులచే ఆయన బందీగా కొనిపోబడెను.

కోట లూథర్ సంరక్షకుడైన ఎలక్టర్ అయిన ఫ్రెడ్రిక్‌నకు చెందును. లూథర్ ప్రాణమునకు ముప్పున్నదని ఫ్రెడ్రిక్ గ్రహించెను గనుక "అపహరణ" (కిడ్నాప్) ఆయనే

జరిగేలా చేసెను. అతిత్వరలో చక్రవర్తిచే లూథర్ బహిష్కరింపబడునని ఆయన ఎరిగియుండెను. ఆయన ఎక్కడ ఉన్నది ఎవరికి తెలియదు గనుక లూథర్ వార్ట్‌బర్గ్‌లో క్షేమముగా నుండెను.

ప్రభువు తన సేవకుని అలా చూచుకొనును. "మన దేవుడింకనూ సురక్షిత బలమైనకోటగానుండును."

"ఆయన నమ్మదగిన డాలు మరియు ఆయుధము"! (లూథర్ వ్యవహారభాషలో వ్రాసిన46వ కీర్తననుండి.)

లూథర్ అపహరింపబడిన వార్త జర్మన్ దేశమంతయూ అగ్నివలె త్వరగా వ్యాపించెను. అపహరించిన వారేమి చేతురోయని తన స్నేహితులు దుఖపడిరి. కాని ఆయన శత్రువులైతే..... దుర్బోధ తుడిచివేయబడిదని. సంబరపడిరి. ఇప్పుడు లూథర్ జీవిత విధానము మారెను. ఆయన గడ్డమున్న ఉన్నత వంశీయునివలె రాజ కుమారుని వస్త్రములు ధరించి మారు వేశమున వెళ్ళెను. వారు ఆయనను "జంకర్ జార్జ్" అని పిలిచిరి. ఇలా చేయుటలో లూథర్ ఏదో ఒక పని కలిగియుండెను. త్వరలోనే ఆయన ప్రసంగములను ఉత్తరములను వ్రాయనారంబించెను. అవి విట్టెన్‌బర్గ్‌లో తన స్నేహితులకు చుట్టు ప్రక్కన సరఫరా చేయబడెను. లూథర్ గ్రంథములను ఇంటి యొద్దకాకుండా చదువుట నిషేధింపబడెను గనుక వారు చాలా జాగ్రత్తగా ఉండవలెను.

వార్ట్‌బర్గ్‌లో లూథర్ ఓ ముఖ్యమైన. దీవెనకరమైన, పెద్ద పనిని ప్రారంభించెను. ఆ పనియేదనగా క్రొత్త నిబంధన గ్రంథమును గ్రీక్ నుండి జర్మన్‌లోనికి అనువదించుట. పదకొండు వారముల పాటు ప్రతి రోజు ప్రొద్దుట ప్రారంభించి మధ్యరాత్రివరకు పని చేసేవాడు. జ్ఞానము మరియు ఖచ్చితమైన తలంపులను ఆ పనికి తగినట్లుగా ప్రభువే ఇచ్చెనని ఆయన చెప్పెను. ముప్పునకు గురైన దేవుని దివ్య వాక్యమును కడు జాగ్రత్తతో అనువదించుపనిఅది. పది నెలల పిమ్మట లూథర్ మరొక్కసారి అకస్మాతుగా విటెన్‌బర్గ్‌కు తిరిగి వచ్చెను. అక్కడ ప్రజల మధ్యన అల్లరి చెలరేగెను. బలవంతముగా రోమన్ క్యాథలిక్ సంఘము యొక్క దురభ్యాసములు పూర్తిగా రూపుమాపు చేయవలెనని వారు భావించిరి. అందుకే సంఘములలో విగ్రహములు వేదికలు నాశనము చేయుటకై మతగురువులు పంపబడిరి.

గందరగోళము ఏలుబడి చేసెను! సంఘ సంస్కరణ గొప్ప ప్రమాదము నందుండెను.

లూథర్ ఈ సంఘటనలను గూర్చి విని గ్రహించి ఇప్పుడు తిరిగి విటన్‌బర్గ్ చేరుకొనెను. ఆయనకు మరియు తన అనుచరులకు మరణశిక్ష విధింపబడెను గనుక అక్కడికి తిరిగి వచ్చుట ఆయనకు ఎంతో ప్రమాదకరము. అయిననూ తిరిగి వచ్చెను! ఒక క్షణముకూడా వెనుకాడకండా ఆనగరమునందలి సంఘమునకు ప్రతి ఉదయము వెళ్ళి ప్రజలకు బోధించుచుండెను. ప్రశాంతముగా ఉండుమని ఆయన వారిని హెచ్చరించెను. నగరములో మరొక్కసారి యథాతథ వాతావరణము నెలకొనెను.

క్రీ.శ. 1522లో లూథర్ అనువదించిన క్రొత్త నిబంధన ఐదువేల ప్రతులు ముద్రింపబడెను. తక్కువ దినములలో అవన్నియూ అమ్మబడెను! ముద్రికులు చాలా కష్టపడవలసి వచ్చెను. ప్రజలు అనుదిన భాషలో అనువధింపబడిన బైబిళ్ళు వేలకొలదిగా పట్టణములు మరియు గ్రామములను చేరుకొనెను. చీకటిలో జ్యోతి వలె దేవుని వాక్యము అంతటయూ ప్రసరించెను. ఆ జ్యోతిని మోయు వానిగా దేవుడు లూథర్‌ను నియమించెను. లూథర్ మరియు తన స్నేహితుల సహాయముచే పాతనిబంధన అనువాదమును ప్రారంభించెను. పాతనిబంధనను ఉత్పత్తి చేయుటకు అది సంవత్సరములు పట్టెను. క్రొత్తనిబంధనతో పోలిస్తే పాత నిబంధనను అనువదించుట చాలా కష్టము. క్రీ.శ. 1534లో అది పూర్తిగాచెయబడెను.

బోధకులు అంతట వెళ్ళిరి మరియు వారెక్కడికి వెళ్ళినా వారి సందేశమును ఆలకించుటకె

గుమికూడేవారు. వారు దేవుని వాక్యము కొరకై ఆకలి గొనిరి గనుక దానిని వినుటకై ఆరాట పడిరి. కృప ద్వారా ప్రభువైన యేసు నందలి విశ్వాసము ద్వారా మాత్రమే వారు ఎలా రక్షింపబడుదురో దేవుని వాక్యము తెలుపును. ఈ విధముగా ప్రభువు తన వాక్యము ద్వారా వేల హృదయములలో పనిచేసెను. రోమన్ క్యాథలిక్ మతపు అబద్ధముల ద్వారాగాక తన దివ్య వాక్యముద్వారా ఆయన ప్రజలను పరిమార్చును. ఇది హృదయ నిజ మార్పు, పరివర్తనము!

# 7. సంస్కరణ కొనసాగెను కాని ప్రమాదములు చెలరేగెను.

లూథర్ తన సంస్కరణ కార్యమును కొనసాగించెను. పరిచర్య నిమిత్తమై ఆయన అనేక విద్యార్థులకు తర్ఫీదునిచ్చెను. సంఘ కార్యక్రమములను కూడా సంస్కరింపవలసివచ్చెను. ఇప్పుడు ప్రజల దైనందిన భాషలో దేవుని వాక్యమును బోధించుట సంఘ కార్యక్రమములో అతి ప్రాముఖ్య భాగమాయెను. ఇక నెన్నటిని బలిపూజ ఉత్సవము జరుగదు. (బలిపూజోత్సవము జరుపబడిసప్పుడెల్లా (మాస్) ప్రభువైన యేసు బలియర్పణ పునరావృతము చేయబడునని రోమన్ క్యాథలిక్ సంఘము బోధించెను.) ప్రభురాత్రి విందు లేదా పవిత్ర సంస్కారము బలిపూజ స్థానమునందు వచ్చెను. ప్రభురాత్రి భోజన సంస్కారములన్నింటిలో రొట్టె తినుట మాత్రమే గాక ప్రతియొక్కరు ద్రాక్షారసమును పుచ్చుకొందురు. రోమన్ క్యాథలిక్ సంఘములో నైతే మతగురువు మాత్రమే ద్రాక్షారసము త్రాగుటకు అనుమతింపబడెను ఎందుకంటే వారి బోధ ప్రకారము ద్రాక్షారసము ప్రభువైన యేసు రక్తము వలె మారును. దానిని ఒక్క చుక్కకూడా ఒలికింపకూడదు.



సంఘము పాడవలెనని లూథర్ కోరెను. స్వయాన ఆయనే కీర్తనలు వ్రాసేవాడు. ఉదాహరణకు "మా కర్త గట్టి దుర్గము నే నమ్ము ఆయుధంబు" అనువాద కీర్తన ఆంధ్రక్రైస్తవ కీర్తన 37. లూథర్ ఎంతో చక్కటి అభిరుచిగలవాడు గనుక ఆయనే తన కీర్తనలకు సంగీతము కూర్చెడివాడు. సంఘములు, పాఠశాలలు, ఇండ్లు మరియు పని స్థలములలోనూ ఆ కీర్తనలు వినబడును. సంత వీధులలో లూథర్ కీర్తనలను ప్రజలు విందురు!

జర్మన్ మహా సామ్రాజ్యములో క్రీ.శ.1530లో రాజకీయ ప్రతినిధి సభ జరుపబడెను. సంస్కరణను బలపరచిన రాకుమారులునూ హాజరైరి, లూథర్ అనుచరులు

హింసింపబడుటను వారు నిరసించిరి (ప్రొటెస్ట్) చేసిరి. ఈ కారణముచే సంస్కరణను బలపరచు వారందరు ప్రొటెస్టెంట్స్ అని మారుపేరుతో పిలువబడిరి. మెలాంక్తన్ రూపొందించిన లూథరన్ విశ్వాసపు ఒప్పుకోలు ప్రతిని రాకుమారులు చక్రవర్తికిచ్చిరి. (పండితుడైన ఆచార్య మెలాంక్తన్ లూథర్‌కు విశ్వసనీయమైన మంచి మిత్రుడు.) కాని చక్రవర్తి ఏ మాత్రమును ఆసక్తి చూపలేదు. ఆగ్స్‌బర్గ్‌లో జరిగిన సమాలోచన సభలో మెలాంక్తన్ ప్రొటెస్టెంట్‌లను సమర్థించినపుడు ఆయన వినుటకు నిరాకరించెను. తన సామ్రాజ్యమందు కేవలము రోమన్ క్యాథలిక్ మతము ఉండాలని చక్రవర్తి కోరెను!

అతి త్వరలోనే ఇతర స్థలముల ద్వారా సంస్కరణ కార్యము గొప్ప ప్రమాదమును ఎదుర్కొనెను. క్రీ.శ. 1525లో గ్రామ ప్రజలు గొప్ప తిరుగు బాటు చేసిరి. చాలా కాలము పాటు ఉన్న వంశీయులు బడుగు జనమును బానిసవలె ఎంచిరి. సాధారణ జనానీకము కఠిన దారిద్ర్యమందుండిరి. మొదట లూథర్ బడుగు ప్రజలను బలపరచెను. రాకుమారులు మరియు ఉన్నత వర్గీయులు బడుగు జనమును మానవతా దృక్పథము చూడవలెనని లూథర్ కోరెను. థామస్ మూంట్జెర్ నాయకత్వములో సాధారణ జనానీకము ఆయుధములు పట్టినప్పుడు లూథర్ తన మద్దతిని వెనక్కి తీసికొనెను. ఎందుకంటే వారు తమ విడుదలనిమిత్తమై హత్య, దోపిడి మరియు దహన కాండలను వాడిరి. (ఈ ఉద్యమము పెజంట్‌ల రివోల్ట్, రైతుల తిరుగుబాటు అని పేరొందెను). బడుగు జనము పోరాడి పొందాలనుకునే విడుదలవేరు సంస్కరణ కర్తలు పలికిన వేరు. ఆయన వాక్యాను గుణముగా దేవుని ఆరాధించు స్వేచ్ఛను సంస్కరణను కోరిరి. ఇప్పుడు ప్రమాదమేమిటంటే సంస్కరణను బడుగుజన తిరుగుబాటువలె భావిస్తున్నారు. బడుగుజన తిరుగుబాటును బల ప్రయోగము ద్వారా అణచివేయాలని లూథర్ రాకుమారులను కోరెను. తదుపరి జరిగిన ఘోర వధలో వేలకొలది బడుగువర్గము వారు కూలిరి.

ఇక్కడ మరొక ప్రమాదము కూడ కలదు. మత తీవ్ర వాదులని పిలువబడే ప్రొటెస్టెంట్‌లు ఉన్నారు. వారు నేరుగా పరిశుద్ధాత్ముని ప్రేరణ ప్రకారము జీవింతురు. తత్ఫలితముగా వాని జీవితములలో పరిశుద్ధలేఖనములు ప్రాథమిక ప్రాముఖ్యత కలిగియుండక వారి అంత: భావోద్రేకములు "అంతరంగ వెలుగు అధిక ప్రాధాన్యత

కలిగియుండును. లోకముచే కల్మషము కాని పరిశుద్ధుల నిజ సహవాసమును ఈ ప్రజలు ఏర్పరచ ప్రయత్నించిరి.

అది మాత్రమేగాక వారిలో చాలామంది శిశు బాప్తిస్మము తిరస్కరింతురు. ఎవరైతే తమ మార్పును గూర్చి మాట్లాడగలరో వారికి మాత్రమే బాప్తిస్మము అనుమతింపబడును; గనుక శిశువులు మినహాయింపబడిరి! గనుక వీరు అనా బాప్టిస్టులని పిలువబడిరి. (అనాబాప్టిస్ట్ ఉద్యమములో సంపూర్ణ సభ్యులు కావలెనంటే, శిశు వులుగానుండి బాప్తిస్యము తీసుకొనువారు తిరిగి బాప్తిస్మము తీసుకోవాలి.) జర్మనీలో బడుగు జన తిరుగు బాటు తరువాత (ప్రెజంట్ రివోల్ట్) అనా బాప్టిస్ట్ సహవాసములేర్పడెను. త్వరలోనే వారు స్విట్జర్‌లాండ్ మరియు దిగువ దేశాలలో సహితము వ్యాపించిరి. ప్రొటెస్టెంట్‌లలో యథార్థమైన భక్తిపరులైన ప్రజలున్నారు, వారిలో ప్రమాదకరమైన మత తీవ్రవాదులు కూడ ఉన్నారు. ఈ ప్రజలు ఆయుధములు ధరించి ప్రభుత్వాధికారమును ధిక్కరించిరి! మున్‌స్టర్ నగరంలో డచ్ అనాబాప్టిస్ట్ గుంపువారు ఈ భూమిమీద దేవుని రాజ్యమును స్థాపింప ప్రయత్నించిరి. లేడన్ యొక్క వ్యక్తి "కింగ్ ఆఫ్ సియాన్" సియోను రాజుగా ప్రకటింపబడెను. మరియు లూథరన్‌లు మరియు రోమన్ క్యాథలిక్‌లు నగరమునుండి బహిష్కరింపబడిరి!

పరిశుద్ధముగా మారుటకు బదులుగా మున్‌స్టర్‌లో జీవితము నానాటికి అధిక పాపాత్మకమాయెను త్వరలోనే మున్‌స్టర్ మరియు పరిసర ప్రాంతములలో నివసించు రాకుమారులు నగరమును స్వాధీనపరచుకొని మత తీవ్రవాదమును అంతమునొందించిరి.

అనాబాప్టిస్ట్‌లు సంస్కరణకు ఎందుకు బెదిరింపుగానుండిరి? సంస్కరణ ఉద్యమ వాదులందరు మున్‌స్టర్ లోని అల్లరి మరియు తిరుగు బాటు దారులైన అనాబాప్టిస్ట్‌ల లాంటి వారేనని చాలామంది భావించిరి.

అదృష్టవశాత్తు ఇతర రకములైన బాప్టిస్ట్ వారు కూడా ఉన్నారు, వారు మెనొనైట్‌లుగా పిలువబడిరి. దాని వ్యవస్థాకునిపేరు మెన్నొసైమన్స్. వారునూ శిశు బాప్తిస్మము తిరస్కరింతురు. ఒట్టుపెట్టుకొనరు, సైన్యములో చేరరు. కాని మున్‌స్టర్‌లో జరిగే తిరుగుబాటును వారు నిశ్చితముగా తిరస్కరించిరి.

# 8. లూథర్ - అంతము వరకు కష్టపడి పనిచేసెను.

క్రీ.శ.1530-1545 సం॥లలో కొనసాగివృద్ధినొందెను, ప్రత్యేకముగా జర్మనిలో లూథర్ కష్టించి పని చేసెను. విశ్వసనీయులైన స్నేహితులు మరియు సహాయకులచే బలపరచబడెను.



పరిచారకులుగా కాబోయే విద్యార్థులకు ఎంతో బోధన మరియు శిక్షణనివ్వవలసి వచ్చెను. కాని శిక్షణ కావలసినది విద్యార్థులకే కాదు గాని సాధారణ ప్రజలకునూ అవసరమాయెను ఎందుకంటే బైబిల్ నిజ సందేశము విషయములో వారు ఎంతో అజ్ఞానులుగానుండిరి. ఏది ఏమైనా లూథర్ ఒక్క విషయములో తప్పుచేసెను. అది చాలా విచారకరము. ప్రభురాత్రి బోజనము ప్రభువైన యేసు రక్తము మరియు శరీరమువలె మారును, ఇది రోమన్ క్యాథలిక్ సంఘ బోధ (దీనిని ట్రాన్‌సబ్ స్టాన్సియేషన్ సిద్ధాంతము అని అందురు . దీనిని మనము 29వ అధ్యాయములో చదివెదము) కాని క్రీస్తు తన శరీర స్వభావము చొప్పున అంతటయుండును, గనుక ద్రాక్షారసము మరియు రొట్టెలోనూ క్రీస్తు సాక్ష్యాత్కరించును అని లూథర్ విశ్వసించెను. "నాకొరకైన అనుగ్రహింనబడిన మరియు క్రుమ్మరింపబడిన క్రీస్తు శరీరము మరియు రక్తము, ప్రభురాత్రి విందు సమయములో నాకై అనుగ్రహింపబడి క్రుమ్మరింపబడును". మనము దీనిని కాన్ సబ్‌స్టాన్సియేషన్ సిద్ధాంతమని అందుము. ఈ సిద్ధాంతము సంస్కర్తలలో అసమ్మతి మరియు అనైక్యతకు దారి తీసెను. ఇది చాలా విచారకరము. ఈ అంశమును గూర్చి రాబోవు అధ్యాయములలో మనము ఎక్కువగా చదువుకొందుము.

క్రీ.శ.1525 సం॥లో, లూథర్ వివాహమాడెను. మత గురువులు బ్రహ్మచర్యము పాటించాలి అని నొక్కిచెప్పు రోమన్ క్యాథలిక్ సంఘ నియమములకు విరుద్ధముగా చాలా దూరముగా లూథర్ వుళ్ళెను గనుక ఆయన తిరిగి రాని రాజీపడని స్థితికి చేరుకొనెను. ఆయన స్నేహితులు మరియు శత్రువులు తన అంతరమునెరుగుదురు.

లూథర్ క్యాథరిన్ వాన్ బోరను వివాహమాడెను. క్యాథరిన్ పదవయేట మత కన్య మఠంలో చేర్చబడెను. అక్కడ తను తన జీవితాంతము ఉండవలసియుండెను. ఆశ్రమములోనుండగా మఠ కన్యకలు లూథర్ గూర్చి వినిరి.

వారు ఆయన కరపత్రికలను కొన్నిటిని చదివిరి. రోమన్ క్యాథలిక్ సంఘము మరియు మఠ జీవితములోని తప్పిదములను ఈ పత్రికలద్వారా వారు గ్రహించులాగున ప్రభువు వారి నేత్రములు తెరిచెను.

తత్ఫలితముగా క్రీ.శ.1523సం॥లో మరో పదకొండుగురు మఠకన్యకలతో సహా ఆశ్రమమునుండి పారిపోయిరి. వారందరు కలసి విట్టెన్ బర్గ్‌కు వచ్చిరి. లూథర్ క్యాథరిన్‌ను గూర్చి తెలుసుకొని క్రీ.శ.1525సం॥లో ఇరువురు వివాహమాడిరి.

తను వివాహమాడినందు రోమన్ క్యాథలిక్ స్థావరములు అనేక ఎగతాళి మరియు దుర్భాషలు లూథర్‌పై రువ్విరి. "వారికి పిల్లలే పుట్టినట్లైతే, వారు దయ్యపు పిల్లలైయుందురు.......!" అని ఆయన శత్రువులు పరిహాసం చేసిరి.

లూథర్, క్యాథరిన్ దంపతులు 25యేండ్లకు పైబడి వివాహ జీవితమును అనుభవించిరి. లూథర్ తన అనేక క్లిష్టమైన కాలములలో "క్యాథి" నుండి ఎంతో ఆదరణ పొందెను.

లూథర్, క్యాథరిన్‌లకు ఆరుగురు సంతానముండెను. 13సం॥ల యౌవన బాలిక వారి కూతురు చనిపోయినప్పుడు వారు చాలా బాధపడిరి. కాని వారి కూతురు తనతో పరలోకమందున్నదని దేవుడు వారిని ఓదార్చెను.

క్యాథరిన్ అవిరామ జీవితము జీవించెను. తన సొంత పిల్లలను చక్కగా చూచుకొనుట మాత్రమే గాక వారితో పాటు వారి గృహములో నివసించు విద్యార్థులను, అనాథలను చక్కగా చూచుకొనెను. లూథర్ యొక్క బంధువులునూ వారితో ఉండేవారు. ఆశ్రమమును విడిచివచ్చిన సన్యాసులు తరచుగా వారి ఇంటిలో ఆశ్రయము తీసుకొనేవారు. వ్యాధిగ్రస్తులను క్యాథరిన్ శ్రద్ధతో చూచుకొనెను. ఇవియేగాక, బ్రెడ్ తయారి, కోళ్ళ పెంపకం, కూరగాయలు పండించటం మున్నగునవి చేస్తుండెను! లూథర్ ఉదార స్వభావము గలవాడు గనుక తరచుగా డబ్బు విషయమై తను ఇబ్బంది పడసాగెను. రాత్రులు సహితము మెలకువతో ఉంటుండెను.

లూథర్ ఓ ప్రయాణము నిమిత్తమై సిద్ధపడుచున్నాడు. ఆయన అనేక స్థలములకు వెళ్ళ బోధించువాడు గనుక ఆయనకు ప్రయాణం కొత్తేమికాదు. కాని ఇప్పుడాయన కాస్త భిన్నముగా చేయబోతున్నాడు. పోట్లాడుచున్న ఇరువురు మండలము/జిల్లాలతో ఆయన మాట్లాడబోతున్నాడు. ఆయన వెళ్ళటం చూస్తూ క్యాథరిన్ దిగులుపడెను. ఆయన చాలా కష్టించి పని చేయుచున్నాడు గనుక గత కొన్ని వారములనుబట్టి ఆయన అంత ఆరోగ్యముగా కనిపించుటలేదు.

నాలుగు దినముల ప్రయాణము పిదప లూథర్ ఏసల్బెన్ చేరుకొనెను ఇరువర్గములను సమాధానపరచెను. అక్కడ కూడా ఆయన నాలుగు మార్లు బోధించెను, కాని ఆయన చివరి ప్రసంగము అసాధారణముగానుండెను. ఆయనకు బాగలేనందున పడుకొనెను. శ్వాస తీసికొనుటకు చాలా కష్టమాయెను. ఆయనను చూచుటకు వైద్యులు వచ్చిరి గాని వారేమియూ చేయలేకపోయిరి. తదుపరి మధ్య రాత్రి తను మరణిస్తాడని స్పష్టమాయెను. “మా ప్రభువైన యేసు క్రీస్తు తండ్రివైన దేవా నీకు కృతజ్ఞతలు. నీవు నాకు నీ ప్రశస్త కుమారుని ప్రత్యక్షపరిచావు. నేను ఆయనను నమ్మితిని, నేనాయనను ప్రేమించితిని నా బోధనాంశము ఆయనే” అని ఆయన చెప్పుట ఆయన మిత్రులు వినిరి. “తండ్రీ నా ఆత్మను నీ చేతికి అప్పగించుచున్నాను” అని మూడు సార్లు ప్రార్థించటం వారు వినిరి. తుదిశ్వాస విడిచి ఆయన వెడలిపోయెను.

తన రాజు నిమిత్తమై కృపద్వారా సుసాధ్యము చేయబడిన మంచి విశ్వాస పోరాటము పోరాడి లూథర్ తన జీవితమును ముగించెను. “లూథర్ అసామాన్య దేవుని దాసుడు, విశిష్టమైనవాడు” అని కాల్విన్ చెప్పెను. ఆయన శరీరము విట్టెన్బర్గ్కు తీసికొని పోబడెను. మరణ గంటలు మ్రోగెను ఊరేగింపు గ్రామములు, పట్టణములు మరియు నగరములగుండా వెళ్ళెను. ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ చివరిసారిగా గంటలు మ్రోగెను.

క్యాజల్ చర్చ్‌లో ప్రసంగవేదిక ప్రక్కన లూథర్ పూడ్చిపెట్టబడెను, అక్కడే ఆయన తరచుగా నిలువబడి సువార్త బోధించుచుండెడివాడు. సర్వశక్తిగల దేవునియెదుట అత్యల్పుడనని బావించిన ఈ గొప్ప సంస్కరణకర్త.................... తుదకు తన పరలోకగృహము చేరెను!

# 9. మహా మతోపదేశం

**ఏప్రిల్ 1529లో మార్టిన్ గారి మహా మతోపదేశం ప్రచురించబడింది. వారి సంఘాలలో బోధించుటకు, విశేషంగా యాజకుల సహాయార్థం ఈ గ్రంథం వ్రాయబడింది. ఈ గ్రంథం ఐదు భాగాలుగా విభజింపబడింది: పదాజ్ఞలు, అపొస్తలుల సిద్ధాంతము, ప్రభువు ప్రార్థన, పరిశుద్ధ బాప్తిస్మము మరియు ప్రభువు భోజన సంస్కారము.**

<u>ప్రభువు ప్రార్థన:</u>

శ్రేష్ఠమైన, సంతోషకరమైన జీవితం వేటిలో ఉందో వాటిని చేయాలని మరియు నమ్మాలని మనం ఇంతకు ముందు విన్నాము. ఇప్పుడు మూడవ భాగాన్ని, అనగా ఏ విధంగా ప్రార్థించాలో చూద్దాం. ఎందుకనగా, ఒకడు నమ్మడానికి ఆరంభించినప్పటికి ఏ ఒక్కడు పదాజ్ఞలను పూర్తిగా పాటించ జాలడనే స్థితికి మనం వచ్చి ఉన్నాం, మరియు అపవాది శక్తినంత కూడగట్టుకొని, లోకం మరియు మన శరీరాశలు కూడా మన ప్రయాసాన్నంతా ఎదురాడడం వలన మనం దేవుని నుండి వినుటకంటే, ఆయనకు మొఱ్ఱపెట్టుటకంటే, ఆయనకు ప్రార్థించుటకంటే అత్యవసరమైన దేదియూ లేదు. ఆయన అనుగ్రహించి, సంరక్షించి మనలో విశ్వాసాన్ని అధికంచేసి, పదాజ్ఞలను నెరవేర్చేలా సమర్థించి, మన మార్గంలో ఉన్న అడ్డంకులన్నింటిని, వ్యతిరేకతలను తొలగించేలా చేయుమని మనం దేనికొరకు, ఎలా ప్రార్థించాలో మనకు తెలియజేయుటకు మన ప్రభువైన క్రీస్తు మనం చూడబోవునట్లుగా ప్రార్థనా విధానాన్ని మాటలను తానే మనకు నేర్పించాడు. అయితే, మేము ప్రభువు ప్రార్థనను, ఒక్కొక్క భాగాన్ని వివరించక ముందు క్రీస్తు మరియు అపొస్తలులు కూడా చేసినట్లు ప్రార్థన చేయుటకు హెచ్చరించి, పురికొల్పడం అత్యవసరం. దేవుని ఆజ్ఞ గనుక ప్రార్థించుట మన విధి అని తెలుసుకొనుట మొట్ట మొదటి విషయం. ఎందుకనగా రెండవ ఆజ్ఞలో మనం ఈ విధంగా విన్నాం: నీదేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదని, ఆయన పరిశుద్ధ నామమును స్తుతించాలని. ప్రతి అవసరంలో ఆ నామములో మొఱ్ఱపెట్టాలని లేదా ప్రార్థించాలని.

ఎందుకనగా దేవుని నామంలో మొఱ్ఱపెట్టుట అంటే ప్రార్థించుటయే. కాబట్టి ఇతర ఆజ్ఞలవలె, ప్రార్థన కూడా కచ్చితంగా, హృదయపూర్వకంగా ఆజ్ఞాపించబడింది. మరే దేవుడు ఉండకూడదు, హత్య చేయకూడదు, దొంగిలించకూడదు మున్నగునవి. ప్రార్థించినా ప్రార్థించకపోయినా ఫర్వాలేదని, నేనెందుకు ప్రార్థించాలి, దేవుడు నా ప్రార్థన వింటాడో లేదా చెవిఒగ్గుతాడో లేదో ఎవరికి తెలుసు అని, నేను ప్రార్థించకపోతే మరెవ్వరో ప్రార్థిస్తారని అసభ్యకరమైన ప్రవర్తన గలవారు అన్నట్లు ఏ ఒక్కరూ అనకూడదు. ఆ విధంగా వారు ఎన్నడు ప్రార్థించని అలవాటుకు గురై, మనం వారికి ప్రార్థించడం విధికాదు లేదా ప్రార్థించాల్సిన అవసరం లేదని బోధించామనే భ్రమలో ఉంటారు. ఎందుకంటే మేము వేషధారణతో కూడిన ప్రార్థనలను తిరస్కరిస్తాం.

ఇప్పటి వరకు చేసిన ప్రార్థనలు, మనుష్యులు వచ్చిరాని మాటలతో అరుపులతో, నిజానికి సంఘాలలో చేసే అలాంటి ప్రార్థనలు అసలు ప్రార్థనలేకావు. ఇలాంటి విషయాలు, చక్కగా పాటించినప్పుడు, చిన్నబిడ్డలకు, పండితులకు మరియు సాధారణ వ్యక్తులకు మంచి అభ్యాసమే కావచ్చును మరియు పాడుట లేదా ప్రకటించుట అని పిలువబడవచ్చును గాని ప్రార్థించుట మాత్రం కాదు. అయితే, రెండవ ఆజ్ఞ బోధించునట్లు ప్రార్థించుట. అనగా ప్రతి అవసరంలో దేవునికి మొఱ్ఱపెట్టుట. ఇది మనం తప్పక చేయవలసింది, ఎంపిక చేసుకునే అవకాశం లేదు. అయితే మనం క్రైస్తవులమైతే, అది మన విధి మరియు కర్తవ్యం.

ఎలాగంటే మన తల్లిదండ్రులకు మరియు ప్రభుత్వానికి విధేయతచూపినట్లు. ఎందుకనగా, దేవుని నామములో మొఱ్ఱపెట్టుట, ప్రార్థించుట గౌరవనీయమైన మరియు ప్రయోజకరమైన పనియైయున్నది. ఈ విషయాన్ని అన్నిటికంటే మిన్నగా గమనించాలి, ఇలా చేయడం ద్వారా ప్రార్థించకుండా మనలను ఆపే అలాంటి ఆలోచనలను తిరస్కరించి, నోర్మూయించగలం. తన తండ్రితో కుమారుడు– “నేను నీకు విధేయత చూపుట వలన ప్రయోజనమేమి? నేను చేయగలిగింది నేను వెళ్ళి చేస్తాను; అంతకంటే ఏమి లేదు” అని అడగడం వ్యర్థమైన ప్రయాసం.

అయితే ఒక ఆజ్ఞ వుంది, ఇది తప్పక చేయాలి. నీయిష్టమైతే చేయి లేక పోతే మానేయ్ అన్నట్టు కాదు గాని ప్రార్థన దేవుని ఉగ్రతకు, కోపానికి కారణం కాకుండా

అర్పించాలి. అందుకే, ప్రార్థించకుండా మనలను నిరోధించే ఆలోచనలను తిప్పికొట్టుటకు, నోర్మూయించుటకు అన్నింటికంటే ముందుగా అర్థం చేసుకోవాల్సింది, గమనించాల్సింది ఇది, మనం ప్రార్థించకపోతే పర్యావసానం ఉండదా లేదా, దేవునికి ఇష్టులైనవారికి పరిశుద్ధులకు మాత్రమే ఇవ్వబడిన ఆజ్ఞ అని మనకు కాదన్నట్లుగా, నిజానికి మానవ హృదయము స్వభావరీత్య ఎల్లప్పుడు దేవుని నుండి దూరంగా పారిపోతూ ఉంటుంది, అంతేగాక దేవుడు మన ప్రార్థనలను కోరుకోడని ఎందుకనగా మనం పాపులం మరియు ఉగ్రతను తప్ప మరేది మనం పొందజాలమని ఊహిస్తుంటాం. ఇలాంటి ఆలోచనకు విరుద్ధంగా (నేను చెప్పునదేమనగా) ఈ ఆజ్ఞను గౌరవించి అలాంటి అవిధేయులకు లోను కాకుండా ఆయన కోపాన్ని మరింత ఎక్కువగా ప్రేరేపించకుండ దేవుని వైపు మళ్ళాలి. ఈ ఆజ్ఞను బట్టి ఆయన మనలను దూరంగా వెళ్ళగొట్టడని, ఆయననుండి దూరం చేయడని ఆయన ఎదుట దీనులమై తగ్గించుకొనేలా ఆయన దగ్గరకు మనలను చేర్చుకుంటాడని, మన కష్టాలను బాధలను మరచి, ఆయన కృపకై సహాయానికై ప్రార్థించాలని. అందుకు భిన్నంగా స్పష్టంగా అర్థం చేసుకోవాలని దేవుడు కోరుతున్నాడు, కాబట్టి పాపంచేత కాటువేయబడిన వారిలో ఆయన కోపంతో ఉన్నాడని లేఖనాలలో చదువుతున్నాం. ఎందుకంటే వారు ఆయన యొద్దకు తిరిగి రాలేదు, ఆయన ఉగ్రత నుండి తప్పించుకొనుటకు, ఆయన కృపను వెదకుటలో వారు శ్రద్ధచూపలేదు.

ఇప్పుడు, ఆయన ప్రార్థించమని ఆజ్ఞాపించాడనే గంభీరమైన వాస్తవంనుండి, ఎవ్వరు కూడా, ఏ విధంగానైనా తన ప్రార్థనను దృవీకరించొద్దు గాని దానిని బట్టి గొప్ప ధననిధిని ఏర్పరచుకొని, ఎల్లప్పుడు ఇతర ఆజ్ఞలనుండి వివరణను వెదకాలి. బిడ్డ తన తల్లిదండ్రులకు తన విధేయతను త్రోసివేయకూడదు గాని ఎల్లప్పుడు ఈ విధంగా ఆలోచించాలి. ఇది విధేయత క్రియ, నేను చేసేది మరే ఉద్దేశంతో గాక కేవలం దేవుని ఆజ్ఞకు విధేయత చూపుటకే చేస్తున్నాను. దాని మీదే నేను స్థిరంగా నిలువబడగలను, నా గొప్పతనాన్ని బట్టి గాక ఆజ్ఞను బట్టి అది గొప్పకార్యంగా భావిస్తాను. కాబట్టి, ఇక్కడకూడా, దేనికొరకు మనం ప్రార్థిస్తామా దానిని మనం దేవునిచే కోరబడినదిగాభావించి, ఆయనకు విధేయత చూపుతూ చేయాలి. ఈ క్రింది విషయాన్ని ప్రతిబింబించాలి. నా విషయములో అది విలువలేనిదే; దేవుడు ఆజ్ఞాపించాడు గనుక

దానిని నేను చేస్తున్నాను. కాబట్టి ప్రతి ఒక్కరు ప్రార్థనలో ఒకడు ఏమి చెప్పాడు అని కాదు గాని దేవుని ఆజ్ఞకు విధేయత చూపుతూ దేవుని సముఖానికి ఎల్లప్పుడు రావాలి.

కాబట్టి మనం ప్రార్థిస్తాం, మన ప్రార్థనను ఏ విధంగానైనా తృణీకరించకూడదని జాగ్రత్తగా హృదయంతో గ్రహించాలని హెచ్చరించాలి. అపవాది నామంలో ఇప్పటినుండి బోధించబడిందేమంటే ఈ విషయములను ఎవ్వరు భావించ కూడదు – దేవుడు విన్నా వినక పోయినా పనిచేయడం సరిపోతుందని మనుష్యులు అనుకోకూడదు. అయితే ఇది ప్రార్థనను పనిలో పెట్టినట్లే. సనుగుకొన్నట్లే కాబట్టి ప్రార్థన వ్యర్థమే. ఎందుకంటే ఇలాంటి ఆలోచనలు మనలను వ్యర్ధపరుస్తాయి, దారితప్పిస్తాయి; నేను పరిశుద్ధుడను గాను; నేను పరిశుద్ధ పేతురు లేదా పరిశుద్ధ పౌలువలె ఉంటే అప్పుడు నేను ప్రార్థిస్తాను అనుకోవద్దు. అయితే ఇలాంటి ఆలోచనలు సత్యదూరాలు, ఎందుకంటే పరిశుద్ధ పౌలుకు అన్వయింపబడిన ఆయన శ్రేష్ఠమైన, లేదా పరిశుద్ధమైన ఆజ్ఞను పొందానని అతిశయపడకుండునిమిత్తం ఆ ఆజ్ఞే నాకు కూడా అన్వయింపబడింది; ఆయన భాషలో ఎలాగో నా భాషలో కూడా రెండవ ఆజ్ఞ జమచేయబడింది. కాబట్టి నీవు ప్రార్థించాలి, పరిశుద్ధ పౌలు లేదా అతి పరిశుద్ధుల ప్రార్థనవలె నీ ప్రార్థన ప్రశస్తమైనది, పరిశు ద్ధమైనది దేవునికి ఇష్టమైనది. అందుకు కారణం: ఆయన వ్యక్తిత్వంలో పరిశుద్ధుడు అని నేను సంతోషంగా మంజూరుచేస్తాను. గాని ఆజ్ఞనుబట్టి కాదు; ఒక వ్యక్తిని బట్టి దేవుడు ప్రార్థనను పరిగణలోనికి తీసికోడు గాని ఆయన వాక్కును మరియు దానికి చూపే విధేయతను పరిగణలోకి తీసుకుంటాడు. ఎందుకనగా పరిశుద్ధులందరు ఈ ఆజ్ఞమీదే ఆధారపడతారు నా ప్రార్థనకూడా ఆధారపడుతుంది. అంతేగాక, వారు వేటి కొరకు ప్రార్థిస్తారో నేను కూడా వాటికొరకే ప్రార్థిస్తాను. ఆ గొప్ప పరిశుద్ధుల అవసరంవలె నాకు గొప్ప అవసరం ఉంది, అవును, వారికంటే గొప్ప అవసరం నాకుంది.

ఈ విషయం మొదటి, అతి ప్రాముఖ్యమైన అంశంమై ఉండనిమ్ము. అన్ని ప్రార్థనలు దేవునికి విధేయత చూపుట మీదే ఆధారపడి ఉండితీరాలి. మనం పాపులమైనా పరిశుద్ధులమైనా, అర్హులమైనా, అనర్హులమైనా, ఎలాంటి వ్యక్తియైనా ఆయన అవిధేయతలను ఎలాగు కచ్చితంగా శిక్షిస్తాడో అలాగే ప్రార్థించని వారిని కూడా శిక్షిస్తాడు, కోపగించుకుంటే అది మామూలు విషయంగా తీసికోడని మనం తెలుసుకోవాలి. మరో విషయమేమంటే, మన ప్రార్థనలను వ్యర్థపరచడు. ఎందుకనగా

ఆయన జవాబిచ్చుటకు ఇష్టపడకపోతే ఆయన మనలను ప్రార్థించమని కోరడు మరియు దాని తీవ్రమైన ఆజ్ఞగా ఇవ్వడు.

రెండవదిగా, దేవుడు ముందే వాగ్దానాన్ని దానికి కలిపాడు గనుక మనం ఎంతో ప్రాధేయపూర్వకంగా ప్రార్థించాలి. కీర్తన 50:15లో ఆయన సెలవిచ్చినట్లుగానూ, మనం ప్రార్థించిన ప్రకారం కచ్చితంగా నెరవేరుతుంది. "ఆపత్కాలమున నీవు నన్ను గూర్చి మొఱ్ఱపెట్టుము. నేను నిన్ను విడిపించెదను నీవు నన్ను మహిమ పరచెదవు." మత్తయి సువార్త 7:7లో క్రీస్తు ఈ విధంగా సెలవిచ్చాడు - "అడుగుడి మీకియ్యబడును.... అడుగు ప్రతివాడును పొందును." ఇలాంటి వాగ్దానాలు మనహృదయాలను ప్రోత్సహించి, ప్రార్థించుటకు పురికొల్పాలి.

ఎందుకనగా ఆయన తన వాక్కుతో సాక్ష్యమిస్తున్న దేమనగా మన ప్రార్థనలు ఆయనకు ఎంతో ఇష్టమైనవి, అంతేగాక వాటికి తప్పక జవాబులు అనుగ్రహించబడును గనుక మనం ప్రార్థించుట విషయంలో ఆలసత్వం చూపకుండా శ్రద్ధచూపాలి.

ఈ విషయాన్ని ఆయనతో పంచుకొని ఇలా చెప్పవచ్చును: ప్రియమైన తండ్రీ, ఇదిగో నేను నీ యొద్దకు ప్రార్థించుటకు వస్తున్నాను, నా స్వంత ఉద్దేశంలో లేదా నా స్వంత అర్హతతో కాదు గాని నీవు ఆజ్ఞాపించి, వాగ్దానం చేసినందును బట్టి, నీ వాగ్దానం నన్ను మోసం చేయదు లేదా విఫలం చెందదు. కాబట్టి ఎవరైతే ఈ వాగ్దానాన్ని నమ్మరో వారు దేవుని కోపాన్ని రగిలింపజేస్తారని, అలాంటి వారు ఆయనను అగౌరపరచి, అబద్ధంతో నిందిస్తారని వారు తెలుసుకోవాలి.

ఇంతేగాక, మనం ప్రేరేపితులమై ప్రార్థించుటకు పూనుకోవాలి. ఎందుకనగా, ఈ ఆజ్ఞనకు మరియు దేవుని వాగ్దానానికి అదనంగా, ఆయనే ప్రార్థన రూపాన్ని, మాటలను తానే మనకొరకు ఏర్పాటు చేసి వాటిని మన పెదాలమీద పెడతాడు, తద్వారా మనం ఏ విధంగా ప్రార్థించాలి, ఎమని ప్రార్థించాలో నేర్పిస్తాడు గనుక మనం చేసే ప్రార్థన దేవుని కిష్టమైనదనుటలో ఎలాంటి సందేహం ఉండదు మరియు కచ్చితంగా  అలాంటి ప్రార్థనలకు జవాబు దొరుకును. అందుకే మనకు మనమే సిద్ధంచేసే ఇతర ప్రార్థనలకంటె ప్రభువు ప్రార్థన గొప్పప్రయోజనకరమైంది ఎందుకనగా మన మనస్సాక్షి ప్రభువు ప్రార్థన విషయములో ఎలాంటి సందేహాన్ని కలిగి ఉండదు:

నేను ప్రార్థించాను గాని దేవునికి అది ఎంతవరకు ఇష్టమో ఎవరికి తెలుసు అని ఎవరు కూడా చెప్పనవసరము లేదు లేదా నేను సరైన ప్రార్థన రూపంలో ప్రార్థించానా లేదా? అని సందేహపడకూడదు. కాబట్టి మనం రోజు చేసే ప్రభువు ప్రార్థనను మించిన ఘనమైన ప్రార్థన, ఈ భూమి మీద మరోటి లేదు! ఎందుకనగా, ఈ ప్రార్థన శ్రేష్టమైన సాక్ష్యాన్ని కలిగి వుంది, అదేదనగా వినుటకు దేవుడు ఇష్టపడుచున్నాడు, గనుక లోకంలోని సంపదలన్ని ఇచ్చిన ఈ ప్రార్థనను పణంగా పెట్టకూడదు.

ఈ ప్రార్థన మనలో కారణం నిమిత్తం కూడా సమకూర్చి అందించబడింది, మనం యెడతెగక ప్రార్థించేలా బలవంతంచేసి, ప్రాధేయపడే మనలను తొందరపెట్టే అంశమేమనగా, ప్రార్థించే వారెవరైనా చెప్పుటకు ఏదో ఒక అంశం ఉండాలి, ఒక కోరిక ఉండాలి. ఇవేవి లేకుండా దానిని ప్రార్థన అనరు.

కాబట్టి సన్యాసుల, యాజకుల ప్రార్థనను సరిగ్గానే తిరస్కరించారు. వారు రాత్రింబగళ్లు కేకలేస్తారు, సణుగుతారు స్నేహితుల్లా; గాని వారిలో ఒక్కరు కూడా ఒక విషయాన్ని గాని, కోరికను గాని దేవునికి తెలియజేయరు. సంఘాలన్నింటిని సమావేశపరచి యాజకులనందరిని ఒక్కచోట చేర్చి అడిగితే వారు హృదయపూర్వకంగా ఒక ద్రాక్షారసపు బొట్టు కోసం కూడా ఎన్నడు ప్రార్థించలేదని. వారు తమ తప్పును ఒప్పుకుంటారు. ఎందుకనగా వారిలో ఒక్కరుకూడా దేవునికి విధేయత చూపుతూ, ఈయన వాగ్దానంపై నమ్మకంతో వారు ఎన్నడు ప్రార్థించలేదు. వారు ఎన్నడు ఆపత్కాలాన్ని ఎదురుకోలేదు. గాని వారి శాయశక్తులా చేసినప్పుడు, ఇంతకు మించి చేయలేమనుకొని, ఒక మంచిపని చేయుటకు, దేవుని ఋణం తీర్చుకునే ప్రయత్నంలో, ఆయననుండి దేన్నైనా తీసుకొనుటకు అయిష్టతను వ్యక్తపరుస్తూ, కేవలం ఆయనకేమైనా ఇవ్వాలని ఆశించారు.

అయితే నిజమైన ప్రార్థన ఇది అని చెప్పాలంటే ఆ ప్రార్థన యథార్థమైనదై వుండాలి. మనుష్యులు వారి అవస్థను ఎరిగి ఉండాలి, ఆ పరిస్థితి వారిని దేవునికి మొఱ్ఱపెట్టేలా బలవంతంచేయ్యాలి, అప్పుడు ప్రార్థన అదంతట అదే బయటికి వస్తుంది. ప్రార్థనంటే అలాగే ఉండాలి, దానికొరకు ఎలా సిద్ధపడాలో బోధించనక్కర్లేదు, భక్తిని పెంపొందించుకోనక్కర్లేదు. అయితే ఆపత్కాలం మనలను ఎక్కువగా కలవరపెట్టాలి.

అప్పుడు మనగురించి, ఇతరులగురించి, ప్రభువు ప్రార్థనలో సమృద్ధియైన అంశాలు కనుగొంటావు. కాబట్టి, మనకు ఈ విషయాన్నే జ్ఞాపకం చేయుచున్నవి ఏమనగా దానిని ధ్యానించి మన హృదయంలొ భద్రపరచుకోవాలి లేక పోతే ప్రార్థనలో మనం పోగొట్టుకుంటాం. ఎందుకనగా మన అందరికి ఎంతో కొరతవుంది. అయితే గొప్ప కొరత ఏమిటంటే కొరత ఉందని మనం భావించం, గుర్తించం. కాబట్టి దేవుడు మన అనుదిన అవసరాల నిమిత్తం మొఱ్ఱపెట్టుమని కోరుతున్నాడు ఎందుకనగా మనకు ఏమికావాలో ఆయనకు తెలియక కాదుగాని నీ హృదయంలో గొప్ప బలమైన కోరిక చెలరేగి పట్టజాలనంతగా పొందునట్లు నీ జోలెను పట్టుమని ఆయన కోరుతున్నాడు.

కాబట్టి, యౌవన ప్రాయం నుండి ప్రతి ఒక్కరు అనుదిన అవసరత నిమిత్తం ప్రార్థించుటకు అలవాటు చేసుకోవాలి. తనకు ఇబ్బంది కలిగించేది వున్నా లేదా తన తోటి వారికి ఇబ్బంది కలిగించేది వున్నా బోధకుల కొరకు, ప్రభుత్వముకొరకు, ఇరుగుపొరుగువారి కొరకు, గృహసంబధిత అవసరాలకొరకు, దేవుని ఆజ్ఞను చేబూని, ఆయన వాగ్దానాన్ని నమ్మి, ఆయన తప్పక జవాబిస్తాడని నిశ్చయముతో ప్రార్థించాలి. నేను ఎందుకు చెబుతున్నానంటే, నిజంగా ప్రార్థించినట్లు ప్రజలు నేర్చుకొనేలా వారికి జ్ఞాపకం చేస్తున్నాను లేక పొతే వారు ప్రార్థించుటకు అనర్హులుగా మారుతారు, అపవాది కోరేది కూడా ఇదే. తన శక్తినంత వాడి ప్రార్థించకుండా ప్రజలను చేయుటకొరకే. ఎందుకనగా, సరిగ్గా ప్రార్థన చేసినప్పుడు అది వాడికి ఎంతగా నష్టాన్ని, హానిని కలుగిస్తుందో అది వాడికి తెలుసు. మన "ఆశ్రయము", "సంరక్షణ" ప్రార్థన మీదే ఆధారపడివుందని మనం తెలుసుకోవాలి. ఎందుకనగా అపవాదితో పోరాడుటకు మన శక్తి సరిపోదు, వాడి శక్తియుక్తులన్ని మనకు విరోధంగా పనిచేసి, వాడి కాళ్ళక్రింద మనలను నలిపివేయగలవు. కాబట్టి క్రైస్తవుడు అపవాదికి వ్యతిరేకంగా నిలువబడాలంటే మనం ఆయుధాలను ధరించాలి. ఎందుకనగా మనం ఇంత వరకు ప్రార్థించిన గొప్ప విషయాలు, సలహాలను ఉద్దేశాలను హత్యలను మరియు మన శత్రువులను, దాడులను నిరోధించినవే. అపవాది వీటినిబట్టి మనలను నలిపేయాలని అనుకున్నాడు, సువార్తతో సహా, కొంత మంది దైవజనుల ప్రార్థనలను బట్టి వారు మన ప్రక్షాన ఇనుప గోడవలె ఉన్నందుకు మనం బ్రతికి పోయాం. జర్మనీ తన స్వంత రక్తంతో ఏలాగు నాశనం

చేసిందో దానికి వారు సాక్షులై ఉన్నారు. కాని ఎప్పుడు వారు ధైర్యంగా దాని ఎదిరించి గెలువగలిగారు. అయినప్పటికీ ప్రార్థన ద్వారానే అపవాదికి సరైన జవాబివ్వగలం. యథార్థంగా ప్రార్థించినప్పుడే, ఎందుకనగా, ప్రియమైన తండ్రి నీచిత్తం నెరవేర్చునుగాక అని దైవజనులు, క్రైస్తవులు ప్రార్థించినప్పుడెల్ల అత్యున్నత స్థలంనుండి దేవుడు ఈ విధంగా జవాబిస్తున్నాడు. అవును, ప్రియబిడ్డ అపవాది, లోకం వ్యతిరేకంగా పని చేసినప్పటికీ అలాగు జరుగును గాక! దీనిని ఒక హెచ్చరికగా తీసుకుందాం. మొదట మనుష్యులు ప్రార్థనను ప్రశస్తమైన గొప్ప విషయముగా గౌరవించునట్లు, వట్టి మాటలు వల్లించుటకు ఒక అవసరం కోసం ప్రార్థించుటలో వున్న తేడాను వారు సరిగా తెలుసుకోవాలి. ఎందుకనగా మేము ప్రార్థనను తిరస్కరించం గాని వ్యర్థమైన కేకలను సణుగులను తిరస్కరిస్తాం, క్రీస్తు తానే దీర్ఘమైన ప్రార్థనలను నిషేధించాడు, తిరస్కరించాడు కూడా. ఇప్పుడు మనం క్లుప్తంగా ప్రభువు ప్రార్థనను అధ్యయనం చేద్దాం.

ఇక్కడ మన జీవితకాలం వరకు నిరంతరం ప్రార్థించేలా మనలను బలవంతపెట్టే ఏడు అవసరాలకు సంబంధించిన ఏడు విన్నపాలను మనం ధ్యానిద్దాం:

## మొదటి విన్నపము - నీ నామము పరిశుద్ధపరచబడును గాక!

ఇది నిజానికి అర్థం లేని మాట. జర్మనీ మాతృ భాషగలవారు ఇలాంటి మాటను వాడరు గాని మరో విధంగా చెబుతారు: పరలోకపు తండ్రీ, నీ నామములో అన్ని విషయములో పరిశుద్ధ పరచబడేలా సహాయము చేయుము. అయితే ఆయన నామము పరిశుద్ధపరచబడును గాక అని ప్రార్థించుటలో అర్థమేమి? ఆయన ఇంతకు ముందే పరిశుద్ధుడు కాడా? జవాబు: అవును, ఆయన నామము ఎల్లప్పుడు స్వభావరీత్యా పరిశుద్ధమైనదే. అయితే మన వాడుకలో అది పరిశుద్ధ మైనది కాదు. ఎందుకనగా, మనం క్రైస్తవులముగా మారినప్పుడు, బాప్తిస్మంపొందినప్పుడు, మనం దేవుని బిడ్డలంగా పిలువబడునట్లు, దేవునికి చెందిన ప్రతిదీ మనకు ఉపయోగపడేలా సంస్కారంద్వారా ఆయన తానే మనతో ఏకమవునట్లు దేవుని నావము మనకీయ్యబడింది.

ఇక్కడ ఇప్పుడు మన గొప్ప శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది, అదేమనగా

ఆయన సరైన ఘనతను పొందాలి. పరిశుద్ధమైన నామముగా గౌరవించబడాలి మరియు మనం కలిగివున్న గొప్ప సంపద మరియు మందిరంగా ఉండాలి. దేవుని నామము పరలోకంలో ముందే పరిశుద్ధమైనదిగా ఉన్నట్లు మనలో భూమిమీద మరియు లోకమంత పరిశుద్ధమైనదిగా ఉండాలని దేవుని బిడ్డలముగా మనము ప్రార్థిస్తాం.

అయితే మన మధ్య అది పరిశుద్ధమైనదిగా ఎలా ఉండగలదు? జవాబు బహు స్పష్టంగా చెప్పవచ్చు: మన సిద్ధాంతాలు మన జీవితాలు దైవికంగా మరియు క్రైస్తవ మతాను సారంగా ఉన్నప్పుడు, ఈ ప్రార్థనలో దేవుని మా తండ్రీ అని సంబోధించినందు వలన, దేవుని బిడ్డలముగా ఆయన నామము అవమానపరచబడకుండా మననుండి ఘనతను స్తుతిని పొందేలా ఎల్లప్పుడు వ్యవహరించడం, భావించడం మన భాధ్యత.

ఇప్పుడు దేవుని నామము మాటలద్వారా లేదా క్రియల ద్వారా అపవిత్రపరచబడుతుంది (ఎందుకనగా ఆ భూమి మీద మనమేది చేసినా, మాటలు లేదా క్రియలద్వారా చేస్తాం). అప్పుడు మొట్ట మొదట, దేవుని నామములో అబద్ధాన్ని, తప్పుత్రోవకు మళ్ళించే విధంగా బోధించినా, ప్రకటించినా, మాట్లాడినా అది అప విత్రపరచడమే, ఆయన నామములో తప్పుడు బోధను విరివిగా వ్యాప్తిచేయవచ్చును గనుక. ఇది నిజానికి దైవిక నామాన్ని అతిగా అపవిత్రపరచడం మరియు అగౌరవ పరచడం. ఇంకా చెప్పాలంటే, మనుష్యులు ఒట్టుపెట్టుకొనుచు, శపిస్తూ, మాయమాటలు చెబుతూ వారి అవమానాన్ని కప్పుకొనుటకు పవిత్రమైన నామాన్ని దూర్వినియోగపరుస్తారు. రెండవదిగా, క్రైస్తవులుగా పిలువబడిన వారు బహిరంగంగా దుర్మార్గ జీవితాన్ని జీవిస్తూ, క్రియలు చేస్తూ, వ్యభిచారులుగాను, త్రాగుబోతులుగాను, లోభులుగాను, అసూయపరులుగాను, ఇచ్చకపు మాటలాడువారిగా ఉండుట ద్వారా దేవుని నామాన్ని అపవిత్రపరుస్తున్నారు. ఇక్కడకూడా మనలను బట్టే దేవుని నామము అపవిత్రపరచబడుతుంది, అగౌరపరచబడుతుంది. మాటలద్వారా, క్రియల ద్వారా తండ్రిని వ్యతిరేకించే దారి తప్పిన కుమారుడు తండ్రికి ఎంత అపకీర్తిని తీసికొస్తాడో తర్వాత తండ్రి ఎంత మనో వేదనకు గురౌతాడో అలాగే, ఆయన నామం పెట్టబడిన మనం ఆయననుండి సద్బోధను పొంది కూడా పరలోకపు దైవిక బిడ్డలంగా జీవింపకుండా, మనలను చూసి వీరు దేవుని బిడ్డలు కాదు అపవాది బిడ్డలు అని ప్రజలు భావించే

విధంగా జీవిస్తూ వుంటే దేవుని నామానికి అపకీర్తిని తెచ్చి తండ్రియైన దేవుని బాధపెట్టిన వారమై ఉంటాం.

ఆ విధంగా ఈ విన్నపంలో, రెండవ ఆజ్ఞలో దేవుడు ఆజ్ఞాపించినట్లు, ప్రమాణంచేయుటకు, శపించుటకు, అబద్ధమాడుటకు, మోసంచేయుటకు ఆయన నామాన్ని వ్యర్థంగా ఉచ్చరించరాదు. గాని దేవునికి మహిమ ఘనత కలిగేలా ప్రయోజనకరంగా వాడాలి. ఎందుకనగా అపవిత్రపరచడానికి, ఆయన నామాన్ని అవమానపరచడానికి ఎవరూ తప్పుగా వాడినా, ఆ కాలంలో, సంఘాలలో హత్యగాని మరేదైనా నేరకార్యం జరిగించితే అది అపవిత్రపరచబడినదిగా భావించబడేది. లేదా జ్ఞాపక చిహ్నాలు ధ్వసం చేయబడినప్పుడు, వాటికవే పవిత్రమైనవి అయినప్పటికీ, వాడకంలో అపవిత్రపరచబడినవి. ఆవిధంగా కేవలం భాషను అర్థంచేసుకుంటే ఈ విషయం తేలిక మరియు స్పష్టంగా ఉంటుంది – అదేమనగా పరిశుద్ధపరచబడును గాక! అనగా స్తుతి, మహిమ, గౌరవం; మాట మరియు క్రియలో.

ఇక్కడ, ఇప్పుడు అలాంటి ప్రార్థన అవసరం ఎంత ఉందో నేర్చుకొనుము. ఈ లోకం అబద్ధ బోధకులచే, తెగలచే నిండి వుండుట మనం చూచినప్పుడు, వారి అపవాది సిద్ధాంతాలూ కప్పిపుచ్చుటకు పరిశుద్ధనామాన్ని ధరిస్తారు, అలాంటి తప్పుడు బోధ, విశ్వాసాని వ్యతిరేకంగా దేవుని నిరంతరం మొఱ్ఱపెట్టాలి మరియు సువార్తను, వ్యతిరేకించేది, హింసించేదేదైనా. బిషప్‌లైనా, నిరంకుశ పాలకులైన, ఉత్సాహికులైనా. అలాగే దేవుని వాక్యం కలిగిన మనకొరకు కూడా ప్రార్థించాలి, ఎందుకనగా మనం దానికి కృతజ్ఞత కలిగి ఉండుట లేదు. ఇప్పుడు నీవు నీ హృదయంలో దీని కొరకు ప్రార్థిస్తే, అది దేవునికి ఇష్టమైనదని కచ్చితంగా తెలుసుకోవచ్చును; ఎందుకనగా ఆయన ఘనతా స్తుతి సమస్తానికి మించి హెచ్చించబడుట కూడా. అంతేగాక ఆయన వాక్యం పవిత్రంగా భావించబడుటకంటే ఎంతో ప్రశస్తమైనది. ప్రియమైనదిగా భావించబడుటకంటే మరే విషయాన్ని ఆయన వినుటకు ఇష్టపడడు.

## రెండవ విన్నపము - నీ రాజ్యము వచ్చును గాక!

ఘనత మరియు దేవుని నామము గురించి మొదట విన్నపంలో మనం ప్రార్థించాం. ఆయన మనలో స్తుతించబడి ఘనపరచబడునట్లు సిద్ధాంతము మరియు జీవితంలో ఘనంగా ఎంచబడి లోకపు అబద్ధాలను దుర్మార్గాని ఆయన నామంతో కలిపి ఉండకుండా నిరోధించాలని, ఇక్కడ మనం ఆయన రాజ్యము వచ్చును గాక అని ప్రార్థిస్తున్నాం. అయితే దేవుని నామము దానికదే పరిశుద్ధమైనదిగా ఉన్నట్లే, మన మధ్య పరిశుద్ధ పరచబడాలని ప్రార్థిస్తాం. అలాగే ఆయన రాజ్యము దానికదే వస్తుంది, మనం ప్రార్థించక పోయినా, అది మన మధ్యకు వచ్చునట్లుగా ప్రార్థిస్తున్నాం, మనలో ఉండేటట్టు, ఎవరి మధ్య ఆయన నామం పరిశుద్ధ పరచబడిందో, ఆయన రాజ్యం వర్ధిల్లుతుందో వారిలో భాగంగా ఉండుటకై ప్రార్థిస్తున్నాం.

అయితే దేవుని రాజ్యం అంటే ఏమిటి? జవాబు: మనం మతోపదేశంలో మనం నేర్చుకున్నదే అదేమనగా మన ప్రభువును, యేసు క్రీస్తును తన కుమారుని దేవుడు అపవాది శక్తినుండి లోకాన్ని విమోచించి విడుదల కలిగించు నిమిత్తం మరియు మనలను ఆయన యొద్దకు తీసుకొని పాపం, మరణం మరియు చెడు మనస్సాక్షి విరుద్ధంగా నీతి రాజ్యంలో జీవం, రక్షణతో పరిపాలించుటకు లోకానికి పంపెను. ఆయన తన పరిశుద్ధ వాక్యం ద్వారా మన వినికిడిలోకి తీసుకొనివచ్చుటకు, ఆయన బలంతో మనలను ప్రకాశింపజేయుటకు, మనలో విశ్వాసాన్ని బలపరచుటకు ఆయన పరిశుద్ధాత్మను కుమ్మరించెను. కాబట్టి, మొదట ఇక్కడ మనతో ఇది ప్రభావభరితంగా ఉండునట్లు మరియు ఆయన నామము దేవుని పరిశుద్ధ వాక్యం ద్వారా స్తుతించబడునట్లు మరియు దానిని అంగీకరించి, నిలిచియుండులాగున, దానిలో ఎదుగు లాగున క్రైస్తవ జీవితం ఉండునట్లు మరియు ఇతరులు కూడా దాని విలువను గ్రహించి పాటించునట్లు లోకమంత శక్తి కలిగి ముందుకు సాగిపోవునట్లు, విమోచనలో పాలి భాగస్తులగునట్లు ఇప్పుడు ఆరంభమైన ఒకే రాజ్యంలో అందరు కలిసి నిరంతరం ఉండే విధంగా పరిశుద్ధాత్మచే నడిపించబడునట్లు ప్రార్థిస్తాం.

ఎందుకనగా దేవుని రాజ్యము మనకు రెండు విధాలుగా వస్తుంది; మొదటిది, ఈ సమయంలో వాక్యం మరియు విశ్వాసము ద్వారా; రెండవది, నిత్యత్వంలో నిరంతరం

ప్రత్యక్షత ద్వారా. ఇప్పుడు మనం ఈ రెండింటి కోసం ప్రార్థిస్తాం, అందులో ఇంకా ప్రవేశించిన వారికి వచ్చునట్లు మరియు రాజ్యాన్ని పొందినవారు అనుదినం అధికంగా పొందునట్లు ఆ తరువాత నిత్య జీవం పొందునట్లు ప్రార్థిస్తాం. ఇవన్నియు ఈ విధంగా చెప్పడమే: ప్రియమైన తండ్రీ, మొదట నీ వాక్యమును ఇమ్మని ప్రార్థించుచున్నాం, సువార్త ప్రపంచమంతట సమృద్ధిగా ప్రకటించబడునట్లు ప్రార్థించుచున్నాం. రెండవది, విశ్వాసంతో నీ వాక్యమును గైకొని మాలో జీవించి పనిచేయునట్లు, నీ వాక్యము మరియు పరిశుద్ధాత్మ శక్తి ద్వారా నీ రాజ్యము మా మధ్య ప్రభావం కలిగివుండునట్లు ప్రార్థిస్తున్నాం. అపవాది రాజ్యము నాశన మగునట్లు, మీా మీాద వాడికి ఎలాంటి హక్కు గాని శక్తిగాని లేకుండా ఉండునట్లు అంతిమంగా పూర్తిగా నాశనమగువరకు మరియు పాపము, మరణము మరియు నరకము పూర్తిగా తొలగించబడి నీ సంపూర్ణ నీతి మరియు ధన్యకరమైన సన్నిధిలో నిరంతరం జీవించునట్లు ప్రార్థిస్తున్నాం.

దీనినుండి మనం గ్రహించేదేమంటే, మనం ఆహారం లేదా తాత్కాలికమైన, క్షేమమైన వాటికొరకు ప్రార్థించక నిత్యమైన లెక్కించజాలని సంపద మరియు దేవుడే కలిగివున్న సమస్తాన్ని కొరకు వాటి కొరకు ప్రార్థించమని దేవుడే మన కాజ్ఞాపించకపోతే మానవ హృదయం కోరుకొనుటకు కూడా అందనంతా గొప్ప విషయాలకై ప్రార్థిస్తున్నామని నీవు గ్రహిస్తావు.

అయితే ఆయన దేవుడు గనుక ఎవ్వరు కూడా గ్రహింపజాలనంతగా సర్వసమృద్ధిని అనుగ్రహించే గౌరవాన్ని ఆయన పొందాలనుకుంటాడు నిత్యమైన, నిరంతరం ప్రవహించే నీటిబుగ్గవలె, నిరంతరం ఇవ్వాలనుకుంటాడు. మనం ఆయనను గొప్పవిషయాలను అడిగి పొందాలని దేవుడు కోరుతున్నాడు. మనం అడగకుంటే, నమ్మకంతో ప్రార్థించకపోతే ఆయన కోపగించుకుంటాడు.

ఎందుకనగా సంపన్నుడైన సర్వ శక్తిగల చక్రవర్తి ఏంకావాలో కోరుకోమని ఒక బిక్షగాడిని అడిగినట్లు దేన్నైనా ఇవ్వడానికి చక్రవర్తి సిద్దం ఉంటే వెర్రివాడైనా బిక్షగాడు కేవలం గంజి మెతుకులను కోరుకుంటే వాడిని కచ్చితంగా దుష్టుడు దుర్మార్గుడు అనుకోవాల్సిందే. ఎందుకనగా వాడు తన చక్రవర్తి ఆజ్ఞను వట్టిమాటగా, తమాషాగా అన్నట్లుగా భావించి, ఆయన సన్నిధికి రావడానికి అనర్హుడనని అనుకొన్నాడు. అలాగే

మనకు అనేక చెప్పనశక్యమైన సంపదలను ఇస్తానని ప్రతిజ్ఞ చేసిన వాటిని పొందుటకు ధైర్యంలేక కేవలం ఒక రొట్టె ముక్క కోసమే ప్రార్థించుటకు సాహసిస్తే దేవుని అగౌరవపరచినట్లే అవుతుంది.

ఇదంతయూ, కేవలం కడుపునింపుకొనుటకే దేవునివైపు చూస్తూ, దేవుని నిత్యసంపదలను నిస్సందేహంగా ఆశించక దేవునివైపు చూడని సిగ్గుకరమైన అపనమ్మకం యొక్క లోపమే. కాబట్టి దీనికి వ్యతిరేకంగా మనం బలోపేతంకావాలి. ఇదే మన మొదటి ప్రార్థన కానివ్వండి, అప్పుడు, నిజంగా క్రీస్తు బోధిస్తున్నట్లుగా మిగతా వాటిని సమృద్ధిగా పొందుతాం, (మత్తయి 6:33లో) మొదట ఆయన రాజ్యమును ఆయన నీతిని వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును. నిత్యమైన, అక్షయమైన వాటిని మనకు ఆయన వాగ్దానం చేసినప్పుడు మన అవసరాలు తీరక బాధపడేలా తాత్కాలిక విషయములపట్ల ఆసక్తి కలిగిఉండేలా ఎలా అనుమతించగలడు?

## మూడవ విన్నపము - నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక!

ఆవిధంగా, మనచే దేవుని నామము ఘనపరచబడునట్లు మరియు ఆయన రాజ్యము మన మధ్యలో ప్రభావం కలిగి ఉండునట్లు మనము ప్రార్థించాం. దేవుని గౌరవార్థం మరియు మనరక్షణార్థం రెండు విషయాలను మనం గ్రహించాం. అవేవనగా, మన స్వంత దేవునిగా స్వీకరించాం, ఆయన సర్వసంపదలను పొందాం గాని ఒక గొప్ప అవసరం కలిగింది, అదేదనగా, మనం వాటిని గట్టిగా చేయబడతాం మరియు వాటిని బట్టి మనకు మనం చీల్చబడుటకు ఇష్టపడి ఎందుకనగా మంచి ప్రభుత్వంవలె, సరిగ్గా స్థాపించి పరిపాలించాల్సిన ఒకేఒక అవసరమే గాని మరికొందరు దానిని వ్యతిరేకిస్తారు, సంరక్షించగలుగుతారు, స్థిరంగా కొనసాగించగలుగుతారు. అలాగే ఇక్కడకూడా మనం గొప్ప అవసరంకోసం ప్రార్థించినా, సువార్త కొరకు, విశ్వాసం కొరకు, పరిశుద్ధాత్మ కొరకు మరియు ఆయన మనలను పాలించుటకొరకు మరియు అపవాది శక్తినుండి

విమోచించుట కొరకు ప్రార్థించినా, ఆయన చిత్తమును నెరవేర్చబడునట్లు ప్రార్థించాలి. మనం దానిలో నిలిచి ఉండినట్లైతే, వింతైన సంగతులు సాధించవచ్చును, ఆ తరువాత మనం చేసే రెండు విన్నపాల నెరవేర్పును వ్యతిరేకించి విరోధించుటకు ప్రయత్నించే సమస్తాన్ని బట్టి అనేకమైన ఎదురుదెబ్బలను మనం భరించాల్సి ఉంటుంది.

ఎందుకనగా అపవాది ఏవిధంగా వ్యతిరేకించి నిరోధిస్తుందో ఎవరు నమ్మరు మరియు ఆ విధంగా ఎవరూ బోధించుటకు, నమ్ముటకు సాహసించరు. దైవ నామము వంకతో ప్రశస్తమైన నెపముతో గౌరవంపొందిన అతని అబద్ధాలను, బోధలను బట్టబయలు చేసి, అవమానపరిస్తే, అంతే గాక హృదయంలోనుండి తరిమేస్తే, అతని రాజ్యానికి ఆటంకాన్ని అంతరాయాన్ని కలిగిస్తే అది చెప్పకో లేనంతగా అతన్ని గాయపరుస్తుంది. అందుకే తన శక్తిని బలాన్ని వాడుతూ గర్జించు శత్రువువలే వీర విహారం చేస్తూ తన క్రిందనున్న వారిని అణగద్రొక్కుతాడు, అంతే గాక లోకాన్ని మన స్వంత శరీరాన్ని తన మైత్రి బృందంగా చేర్చుకుంటుంది. ఎందుకనగా మనం దేవుని వాక్యాన్ని అంగీకరించి విశ్వాసముంచినప్పటికీ మన శరీరము స్వభావరిత్యా సోమరి మరియు కీడువైపే మొగ్గుచూపే గుణము కలది. అయినా ఈ లోకం విపరీతదోరణితోను, దుర్మార్గంతోను నిండివుంది. మనలను తిరిగి వెనుకకు పంపించేందుకు, అడ్డుబండగా ఉండుటకు దీన్నే మనమీదికి పురికొల్పుతాడు, దమనకాండకు అంకురార్పణ చేస్తాడు, పడిపోయేలా చేస్తాడు, మళ్లీ తన ఆధిపత్యంక్రిందికి మనలను తీసుకొని పోయేలా చేస్తాడు. అతని మనస్సు, ఆలోచన, చిత్తం ఇదే, దీనిని సాధించుటకే దివారాత్రులు కృషి చేస్తాడు ఒక క్షణం కూడా విశ్రమించడు, శక్తియుక్తులనన్నింటిని వినియోగిస్తాడు. తాను కనుగొనే ఏ విధాన్నైనా ఇందుకోసము వాడుతాడు.

కాబట్టి మనం క్రైస్తవులమైతే, అపవాది తన సైన్యమంతటితో మరియు మన శత్రువులైన లోకంతో, మన మీదికి, సాధ్యమైన దురదృష్టాన్ని, దు:ఖాన్ని తెచ్చుటకు కచ్చితంగా దాడిచేస్తాడని మనం ఆశించాలి. ఎందుకనగా, దేవుని వాక్యం ఎక్కడైతే, ప్రకటించబడుతుందో, అంగీకరించబడుతుందో లేదా వ్యాపించబడుతుందో, ఫలాన్ని పుట్టిస్తుందో అక్కడ పరిశుద్ధ సిలువ తప్పక ఉంటుంది, సమాధానంఉంటుందని ఎవరూ అనుకోకూడదు; గాని భూమి మీద తనకున్నదంతా పోగొట్టుకొనుటకు సిద్ధపడాలి–

ఆస్తిపాస్తులు, గౌరవం. గృహం, భూములు, భార్యబిడ్డలు, దేహాన్ని చివరికి ప్రాణాన్ని కూడా. ఇప్పుడు ఇలా చేబితే మన శరీరాన్ని గాయపరుస్తుంది, ప్రాచీన ఆదాము; పరీక్ష ఏమంటే మన మీద ఎలాంటి దాడి జరిగినా స్థిరంగా నిలువబడి ఓపికతో సహించాలి, సమస్తాన్ని పోగొట్టుకొనుటకు సిద్ధంగా ఉండాలి.

అందుకే ఇతరమైన మాటికి మల్లే, ఎంతో గొప్ప అవసరం ఉంది – మానక మనం ప్రార్థిస్తాం – ప్రియమైన తండ్రీ, నీచిత్తం నెరవేరునుగాక, మా శత్రువులు మరియు అపవాది చిత్తం కాదు లేదా నీ పరిశుద్ధ వాక్యాన్ని అణగద్రొక్కి మరియు హింసించే దేని చిత్తంకాదు. ఆ విషయంలో మేము ఎలాంటి పర్యవసానాలను ఎదుర్కొవలసి వచ్చినా ఓపికతో సహించునట్లు అనుగ్రహించుము  లేకపోతే బలహీనమైన మా శరీరం సోమరితనంతో దానికి లోబడును లేదా పడిపోవును.

ఇదిగో, ఆ విధంగా మనం ఈ మూడు విన్నపములను, దేవునికే సంబంధం కలిగిన అవసరాన్ని తేలికగా మనకోసం చెప్పుకొన్నాం. ఎందుకనగా మనమేది ప్రార్థించినా కేవలం మనకోసమే, మనం ముందుగా చెప్పినట్లు, మనం లేకుండా ఏది జరుగగలదో అది మనలో జరుగును గాక! ఎందుకనగా ఆయన నామం ఏవిధంగా పరిశుద్ధ పరచ బడును అపవాది తన అనుచరులందరు కలసి ఏకమై దానికి వ్యతిరేకంగా చెలరేగిపోయినా, కోపగించుకున్నా, సువార్తను పూర్తిగా రూపుమాపాలని ప్రయత్నించినా ఆయన రాజ్యము మన ప్రార్థన లేకుండా వస్తుంది. అలాగే ఆయన చిత్తం ఏ విధంగానైనా నెరవేర్చబడును. అయితే మనకొరకే మనం ప్రార్థించాలి. దేవుని చిత్తానికి లోబడి సమస్త ఉద్రిక్తతలకు హింసలకు వ్యతిరేకంగా గట్టిగా నిలుబడేలా వారి ప్రయాసమేమి సఫలంకాని విధంగా ఆయన చిత్తం మనలో ఎలాంటి నిరోధకము లేకుండా నెరవేర్చబడునట్లుగా మనం ప్రార్థించాలి.

అలాంటి ప్రార్థన, అప్పుడు, మన సంరక్షణ మరియు రక్షణ ఇప్పుడు. అపవాది, పోప్, బిషప్‌లు, నీతిమంతులు, అబద్ధ బోధకులు మన సువార్తకు వ్యతిరేకంగా చేసే ప్రతి ప్రయత్నాన్ని తిరస్కరించి కాళ్ల క్రింద అణగద్రొక్కును. వారి చిత్తం నెరవేర్చబడి, వారి పాలన కొనసాతున్నట్లు మనలను అణగద్రొక్కి, పూర్తిగా నాశనంచేయాలని శాయశక్తులు కావాలనే పథకం పన్ని కోపాన్ని, ఆలోచనాన్ని ఏకం చేసే వారి ప్రయత్నానికి

వ్యతిరేకంగా ఒకరు లేదా ఇద్దరు క్రైస్తవుల విన్నపములతోనే గోడలను నిర్మించగలుగుతారు. శత్రువు పరుగెత్తకుంటూ వెళ్ళి ఈ గోడను ఢీకొని ముక్కలు చెక్కలుగా పడిపోతాడు. మనకు ఈ నమ్మకం, ఓదార్పువుంది. ఏమని అంటే అపవాది మరియు మన శత్రువులు వారు ఎంత శకిమంతులు, సురక్షితులు, గర్వంతో విఱ్ఱవీగినా చిత్తము మరియు ఉద్దేశము విఫలమై నిర్వీర్యమవుతుంది. ఎందుకనగా వారి చిత్తము నలుగగొట్టబడి, అడ్డంకు కలిగించకుండా ఉంటే, దేవుని రాజ్యము భూమి మీద నిలిచి వుండదు లేదా ఆయన నామము పరిశుద్ధపరచబడదు.

## నాలుగవ విన్నపము-మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము:

ఇక్కడ ఇప్పుడు, మన శరీరావసరం, భౌతిక జీవం కొనసాగేందుకు ఆహారం యొక్క ఆవశ్యకతను మనం చూద్దాం. ఇది ఎంతో క్లుప్తమైన సరళమైన వాక్యం గాని ఎంతో విస్తృతమైన అర్థాన్నిస్తుంది. ఎందుకనగా అనుదినాహారాన్ని పేర్కొని ప్రార్థించినప్పుడు, అనుదినాహారాన్ని కలిగివుండి ఆస్వాదించేందుకు అవసరమైన వాటన్నిటికొరకు ప్రార్థిస్తున్నావు. మరో ప్రక్క ఆహారం మనకు అందుబాటులోకి రాకుండా అడ్డంకిని కలిగించే ప్రతి దాని కొరకు కూడా ప్రార్థిస్తున్నావు. కాబట్టి నీవు రొట్టెను కాల్చేపొయ్యి, పిండి తొట్టినిదాటి నీ ఆలోచన పరిధిని విస్తృత పరచాలి, మనకు అనుదిన ఆహారాన్ని పోషణను ఇచ్చే దేవుడు పొలాన్ని సంరక్షించి ఆశీర్వదించి, పంటను ఇవ్వక పోతే, ఎందుకనగా మనకు ఆహారాన్ని సమకూర్చుకొని భుజింపజాలము. ఇంకా క్లుప్తంగా చెప్పాలంటే ఈ లోకంలో మన జీవితానికి చెందిన సమస్తం ఈ విన్నపంలో ఇమిడివుంది. ఎందుకంటే, దానిని బట్టి మనకు అనుదినాహారం అవసరముంది. మన శరీరానికి ఆహారం, వస్త్రములు మరియు మిగతా అవసరాలు కలిగి ఉండుట ఒక్కటే కాదు గాని మన రాజులు సమాధానంతోను మనం కలిసి జీవించే వారితో సవ్యంగా వ్యవహరించడు, మనం చేసే వ్యాపార లావాదేవీలన్నింటిలో సౌఖ్యంగా కలసి మెలసి ఉండడం కూడా ఇమిడి వున్నవి. క్లుప్తంగా గృహ మరియు పౌర సంబంధాలు, ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించినంతా ఇందులో ఇమిడివుంది. ఎందుకనగా ఎవడైతే

ఈ రెండు విషయములు అడ్డుకుంటాడో (అంతరాయం మరియు ఇబ్బంది) అక్కడ చెందాల్సిన విధంగా అభివృద్ధిచెందరు, జీవనానికి అత్యవసరమైన వాటికి కూడా కొరత ఏర్పడి తద్వారా మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదముంది. అందుకే అధికారులను గురించి, ప్రభుత్వం గురించి ప్రార్థించాల్సిన అవసరం నిజంగా ఉంది. మన అనుదిన ఆహారాన్ని జీవన సౌఖర్యాలన్నింటిని దేవుడు సంరక్షించేది వాటి ద్వారానే. ఎందుకనగా దేవుని నుండి మంచి ఈవులన్నింటిని సమృద్ధిగా మనం పొందినప్పటికీ, వాటిలో ఒక్కదాని కూడా ఉంచుకోలేము లేదా భద్రంగా, సంతోషంగా వాడుకోలేము, ఆయన మనకు శాశ్వతమైన, శాంతి భద్రతలు గల ప్రభుత్వాన్ని ఇవ్వకపోతే. ఎందు కంటే తిరుగుబాటు, ఘర్షణ, యుద్ధం ఎక్కడైతే కొనసాగుతాయో అక్కడ మన అనుదినాహారం తీసివేయబడుతుంది లేదా కనీసం కొరతైనా ఏర్పడుతుంది.

కాబట్టి, సింహాన్ని లేదా దు:ఖకరమైన హారాన్ని లేదా నాణెము మీదా ముద్రించక, దైవభక్తిగల రాజు కుమారుని చేతిని కప్పే అంగీ భాగంలో రొట్టెముక్కను ఉంచే గుర్తును ముద్రించడం సమంజసం. – వారి అధికారం వలన సంరక్షణను, శాంతిని కలిగివున్నామని వారు లేకుండా మనం మన అనుదినాహారాన్ని కలిగివుండ లేమని భుజింపలేమని అది వారిని వారి ప్రజలకు జ్ఞాపకం చేస్తుంది. కాబట్టి వారు సకల గౌరవానికి అర్హులు, వారి అధికారానికి ఏది మనం ఇవ్వాల్సి వుందో దానిని, నెమ్మదిగా ఆస్వాదిస్తున్నాం, మనకేదైతే వుందో అది వారి మూలాన్నే మనం కలిగివున్నాం. ఎందుకంటే, అలా కాకపోతే మనదగ్గర దమ్మిడి కూడా ఉండదు. అదనంగా, వారి ద్వారా మన మీద దేవుడు ఇంకా అధికంగా ఆశీర్వాదాలను మంచి ఈవులను కుమ్మరించాలని వారికొరకు కూడా మనం ప్రార్థిస్తాం.

భూమి మీద వున్న పరిస్థితులన్నింటికి ఏవిధంగా ఈ విన్నపం విస్తరిస్తుందో ఇది క్లుప్తమైన వివరణగా, ప్రదర్శనగా ఉండనీయ్యండి. దీని నుండి ఎవరైనా సుదీర్ఘమైన ప్రార్థన చేయవచ్చును. అనేక పదాలలో ఇందులో పేర్కొన బడిన అన్ని సంగతులను వల్లిస్తూ మనకు ఆహారాన్ని, పానీయాన్ని, వస్త్రములను, నివాసాన్ని, గృహాన్ని శరీరారోగ్యాన్ని ఇవ్వమని దేవుని ప్రార్థించ వచ్చును. ఆయనే పొలములోని విత్తనాలు మొలకెత్తేలా, పంటపండేలా చేస్తాడు గనుక ఇంకా, ఇంటిలో గృహనిర్వహకత్వాన్ని

నిర్వర్తించుటలో సహాయం చేస్తాడు గనుక, దైవ భక్తిగల భార్యను, బిడ్డలను, నౌకర్లలను ఆయనే అనుగ్రహించి, సంరక్షిస్తాడు గనుక మన చేతి పనిని వ్యాపారాన్ని ఆయనే ఆశీర్వదించి. వర్ధిల్ల చేసి జయాన్ని అను గ్రహిస్తాడు గనుక, నమ్మకమైన ఇరుగు పొరుగు వారిని, మంచి స్నేహితులను అనుగ్రహిస్తాడు గనుక వీటన్నింటి నిమిత్తం మనం ప్రార్ధించాలి. అలాగున దేవుడే మనకు చక్రవర్తులను, రాజులను, భూకమతాలను మరియు దేశ పాలకులను, సలహాదారులను, మెజిస్ట్రేట్‌లను, అధికారులను, జ్ఞానాన్ని, బలాన్ని, విజయాన్ని మరియు వారు సరిగ్గా పరిపాలించునట్లు, శత్రువులను నిర్మూలం చేయగలుగునట్లు సామాన్య ప్రజలను, విధేయులు, శాంతి, సమాధానాన్ని వారి జీవితంలో కలిగించునట్లు, మరోవైపు ఆయన మనలను శరీర సంబంధమై జీవనోపాదికి సంబంధించిన అన్ని రకాల ఉపద్రవాలనుండి కాపాడునట్లు ఉరుములు మెరుపులు, తుఫానులు, అన్ని వరదలు, విషప్రమోగాలు, క్రిమిసంహారకాలు, పశువులకు వచ్చే తెగుళ్ళు, యుద్ధం మరియు రక్తార్పణలను, కరువులు వినాశనకరమైన కౄరమృగాలు, దుర్మార్గులైన మనుష్యులనుండి కాపాడునట్లు ప్రార్ధించాలి. సరళమైన వాటిని నొక్కి చెప్పడం మంచిది. ఇవన్నియు దేవుని నుండే వస్తాయి మనం వీటినిమిత్తం ప్రార్ధించాలి.

అంతేగాక ఈ విన్నపం మన ప్రధాన శత్రువైన అపవాది పై నేరుగా దాడి చేయుటకు ఉద్దేశించబడింది.

ఎందుకనగా దేవునినుండి మనం పొందినవాటిని మననుండి దూరం చేయుటకు లేదా అడ్డగించుటకే వాడి తలంపు మరియు కోరికయై యున్నది. తన అబద్ధములద్వారా ఆత్మలను నాశనముచేయుట ద్వారా తన ఆధీనంలోకి వారిని తెచ్చుటద్వారా అడ్డగించుట మరియు నాశనము చేయుటలో వాడు సంతృప్తి చెందడు గాని స్థిరమైన ప్రభుత్వానన్నింటిని, నవీనమైన, శాంతి సంబంధాలను భూమి మీద వుండ కుండా నిర్మూలించి అడ్డుకుంటాడు. అక్కడ అతడు ఎంతో తింస్కార భావాన్ని హత్యను రాజద్రోహాన్ని, యుద్ధాన్ని, పంటను. పశువులను పాడుచేయుటకు (ఉరుములను మెరుపులను) తీసుకొనివస్తాడు, గాలిని విషంతో నింపుతాడు. క్లుప్తంగా, దేవుని నుండి ఎవరైనా కడుపునిండా ఆహారాన్ని పొంది ప్రశాంతంగా భుజిస్తే అపవాది విచారిస్తాడు, ఒకవేళ అతనికే శక్తివుంటే, మన ప్రార్ధన నిరోధించకపోతే దేవుడే అతన్ని నిరోధించకపోతే

వాడు పొలములో ఒక గడ్డిపోగునైనా ఉంచడు, ఇంట్లో ఒక దుడ్డి నయాపైసనైనా మిగులనివ్వడు. అవును, మన ప్రాణాన్ని కూడా ఒక గంట కోసమైనా విశేషంగా, దేవుని వాక్యాన్ని కలిగి వుండి, క్రైస్తవులుగా మారాలనుకున్న వారిని ఉంచడు.

జాగ్రత్త, ఆ విధంగా, మన ప్రతి అవసరం కొరకు విశేషంగా జాగ్రత్త తీసుకుంటున్నాడో మనకు కనపరచాలని కోరుకుంటున్నాడు, నమ్మకంగా మన శరీర (భౌతిక) అవసరాలను తీర్చుటకు నమ్మకంగా సమకూర్చుతున్నాడు మరియు వీటిని దుర్మార్గులకు దుష్టులకు కూడా సమృద్ధిగా అనుగ్రహించినప్పటికీ, ఆయన హస్తమునుండి వాటిని మనం పొందుకున్నామని గ్రహించు నిమిత్తం మరియు మన పట్ల ఆయన చూపించే తండ్రి మంచితనాన్ని అనుభూతిచెందు నిమిత్తం వాటికొరకు మనం ప్రార్థించాలని ఆయన కోరుతున్నాడు. ఎందుకనగా ఎప్పుడైతే ఆయన హస్తాన్ని ముడుచుకుంటాడో నిజానికి, మనం నిత్యం చూసి, అనుభవించునట్లు ఏదీ వర్ధిల్లదు, అంతంలో నిలువజాలదు, చెడు నాణెమునుబట్టి లోకంలో ఇప్పుడు ఎంత సమస్య వుందో, అవును, అనుదినం అణచివేతను బట్టి, సామాన్య మార్కెట్‌లో ధరల పెరుగుదలను బట్టి, చెరసాలలు మరియు కూలి వారిని బట్టి పేద వారిని అణచివేసి వారి అనుదినాహారాన్ని నోటినుండి లాగేసుకోవాలని కోరేవారిని బట్టి! దీనిని మనం నిజంగా అనుభవించాల్సిందే. అయితే, సామాన్య విజ్ఞాపన ప్రార్థనను మానకుండా జాగ్రత్త తీసుకోవాలి లేకపోతే ప్రభువు ప్రార్థనలోని విన్నపము వారికి వ్యతిరేకంగా మారగలదు.

## ఐదవ విన్నపము - మేము మాఋణస్తులను క్షమించిన ప్రకారము మా ఋణములను క్షమించుము.

మనం దేవుని వాక్యాన్ని కలిగి వుండి, విశ్వాసముంచినప్పటికి మన జీవితం ఎంతో దుర్భరంగా ఉండుటకు సంబంధించి ఈ భావం చెబుతుంది. ఆయన చిత్తాన్ని చేయుము లోబడుము మరియు ఆయన వరాలు, ఆశీర్వాదాలచే మనకు సహాయపడుచున్నప్పటికి పాపం లేకుండా ఉండని స్థితిని ఇది చూపుతుంది. ఎందుకనగా

మనం అనుదినం పడిపోతూ అతిక్రమిస్తూ ఉంటాము. ఎందుకనగా మనకు హానిచేసి, అపహాసాన్ని, కోపాన్ని, పగకు కారణమయ్యే మనుష్యుల మధ్య ఈ లోకంలో మనం జీవిస్తున్నాము. అంతేగాక, మన వెనుక సాతాను ఉన్నాడు. అన్ని వైపుల వాడు దాడి చేయుటకు సిద్ధంగా ఉన్నాడు. మన విన్నపాలన్నింటికి వ్యతిరేకంగా పోరాడుతాడు (మనం ఇంతకు ముందే విన్నప్రకారం), అలాంటి నిరంతరం కొనసాగే సంఘర్షణలో స్థిరంగా నిలువబడి ఉండుట ఎల్లప్పుడు సాధ్యంకాదు.

కాబట్టి, ఇక్కడ కూడా దేవునికి మొఱ్ఱపెట్టి ప్రార్థించాల్సిన గొప్ప అవసరం ఉంది. ప్రియమైన తండ్రి, మా అతిక్రమములను క్షమించుము, మనం ప్రార్థించకముందు ఆయన పాపాన్ని క్షమించడన్నట్టుగా కాదు (ఎందుకనగా మనం ప్రార్థించకముందే లేదా దాని గురించి ఆలోచించకముందే పవిత్రమైన క్షమాపణ అనుగ్రహించే సువార్తను ఆయన ఇచ్చాడు) అయితే మనం అలాంటి క్షమాపణను గుర్తించి అంగీకరించే ఉద్దేశంతో ఈ విషయం చెప్పబడింది. ఎందుకంటే మనం నిత్యం జీవించే ఈ శరీరం దేవుణ్ణి నమ్మదు, విశ్వసించదు మరియు నిరంతరం కీడు కామేచ్ఛలతో, యుక్తులతో మనం దేవుని నమ్మక పాపం చేయుచున్నట్లు, మాట ద్వారా క్రియల ద్వారా చేయకూడదాని చేయుచు, చేయవలసిన దానిని చేయకపోవుటద్వారా, పాపం చేసి మనస్సాక్షి కలవరపడేలా చేయుట, దేవుని ఉగ్రత, విచారానికి భయపడేలా ఆ విషయంలో సువార్త అందించే ఆదరణ మరియు ధైర్యాన్ని పోగొట్టుకొనేలా చేస్తుంది. కాబట్టి మనస్సాక్షి మళ్ళీ స్థిరపరచుకొని ఆదరణ పొందేలా దేవుని సన్నిధికి వెళ్ళడం నిరంతరం అత్యవసరం మనకు.

కాని మన గర్వాన్ని అణచి, మనలను దీనత్వంలో ఉంచే దేవుని ఉద్దేశాన్ని ఇది నెరవేర్చాలి. ఎందుకనగా ఏ విషయములోనైనా ఎవరైనా తన భక్తిని గురించి అతిశయపడి, ఇతరులను కించపరచే అవకాశం ఉంది. దేవుడు ఈ పనిని తన నిమిత్తమే ఉంచుకున్నాడు. ఆ వ్యక్తి తనకు అలాగే గ్రహించుకొని, తన కన్నుల యెదుట ఈ ప్రార్థనను ఉంచుకొన్నపుడు, ఇతరులకంటే తానేమి మంచివాడను కాదని దేవుని సన్నిధిలో అందరు తలవంచుకొని నిలువబడాల్సిందేనని, దేవుని నుండి క్షమాపణను పొందవచ్చునని సంతోషించాలి, క్షమాపణ అవసరం లేని స్థితికి ఈ లోకంలో జీవించినంత

కాలం అతడు చేరుకోగలడని అనుకోరాదు. క్లుప్తంగా, దేవుడు నిరంతరం క్షమించకపోతే మనం నశించెదము.

కాబట్టి, ఈ విన్నపము యొక్క ఉద్దేశమేమనగా, దేవుడు మన పాపాలను పరిగణలోనికి తీసుకొని, మన అనుదిన అవసరాలను ఆపివేయడు గాని ఆయన వాగ్దానం చేసినట్లుగా మనతో కృపతో వ్యవహరిస్తాడని, క్షమిస్తాడని ఆ విధంగా ప్రార్థనలో ఆయన యెదుట నిలువబడేలా మనకు ఆనందాన్ని, మనస్సాక్షి విషయంలో ధైర్యాన్ని అనుగ్రహిస్తాడు. దేవునితో హృదయం సరైన సంబంధాన్ని కలిగి ఉండక పోతే లేదా ధైర్యాన్ని కలిగి ఉండకపోతే ప్రార్థించుటకు సాహసించదు. పాపం క్షమించబడినదనే (కచ్చితమైన) జ్ఞానము నుండి తప్ప ధైర్యం మరియు ఆనందభరిత హృదయం ఉబికి రాదు.

అయితే దీనికి అత్యవసరమైన ఆదరణకలిగించే మార్పు ఒకటి ఉంది: మేము క్షమించిన ప్రకారము సమస్తము క్షమించబడి, మరువబడునని మనం కచ్చితంగా ఎరిగి ఉండాలి. అయితే మన పొరుగు వారిని మనం క్షమించిన ప్రకారం. దేవునికి వ్యతిరేకంగా మనం అనుదినం పాపంచేస్తూ ఉంటాం అయినా ఆయన కృపద్వారా పాపాలనన్నింటిని క్షమిస్తాడు, మనలను గాయపరచే హింసించే: హానిచేసే మనపట్ల దురుసుగా ప్రవర్తించే పొరుగు వారిని నిత్యం క్షమించాలి. ఒక వేళ నీవు క్షమించకపోతే, నిన్ను దేవుడు క్షమిస్తాడని అనుకోకు. అయితే నీవు క్షమిస్తే నీకు ఆదరణ నిశ్చయంగా వుంది – పరలోకంలో నీవు క్షమించబడ్డావు నీవు క్షమించినందుకు కాదు – ఎందుకనగా దేవుడు ఉచితంగా, ఎలాంటి షరతులు లేకుండా క్షమిస్తాడు, ఆయన పవిత్రమైన కృపను బట్టి, ఎందుకనగా  ఆయన వాగ్దానము చేశాడు, సువార్త బోధిస్తున్న ప్రకారం – లూకా 6:37లోని ఈ ప్రార్థన ప్రకారం, వాగ్దానపు గుర్తుతో పాటు, దీనిని మన నిర్ధారణ మరియు నిశ్చయము కొరకు ఆయన ఉంచవచ్చును. క్షమించుడి మీరు క్షమింపబడుదురు. కాబట్టి, ప్రభువు ప్రార్థన అనంతము వెంటనే క్రీస్తు దీనిని మకోసారి చెప్పాడు – మత్తయి 6:14– మనుష్యుల అతిక్రమములను మీరు క్షమించిన యెడల మీ పరలోకపు తండ్రి మీ అతిక్రమములను కూడా క్షమించును.

కాబట్టి ఈ విన్నపానికి ఈ గుర్తు జతచేయబడింది. అదేమంటే, నీవు

ప్రార్థించినప్పుడు, మనం వాగ్దానాన్ని జ్ఞాపకం చేసుకొని ఈ విధంగా ప్రతిబింబిస్తాం. ప్రియమైన తండ్రీ, ఆ కారణంచేత నన్ను క్షమించమని నేను వచ్చి ప్రార్థిస్తున్నాను. నేను నిన్ను సంతృప్తిపరచగలనని కాదుగాని లేదా నా క్రియలద్వారా మెప్పుపొందగలనని కాదు గాని నీవు వాగ్దానం చేసి ముద్రవేశావు గనుక, నీకై నీవే నేను క్షమించబడ్డానని కచ్చితంగా వాగ్దానం చేశావు గనుక బాప్తిస్మము మరియు ప్రభువు భోజన సహవాసం ఏ విధంగా నిత్యత్వపు గుర్తుగా నియమింపబడ్డాయో, ప్రభావం చూపుతున్నాయో అలాగే ఈ గుర్తు కూడా మన మనస్సాక్షిని ప్రభావం చూపుతుందని నిర్ధారించి ఆనందించేలా చేయగలదు. ఈ ఉద్దేశం కొరకే ప్రత్యేకంగా అది ఇవ్వబడింది మనలో నిత్యం ఉండే వస్తువుగా ప్రతి గంట వాడుకొని అభ్యాసం చేయగలుగుటకే ఇవ్వబడింది.

## ఆరవ విన్నపము - శోధనలోకి తేక

మనం వేటికొరకు ప్రార్థిస్తున్నామో వాటిని దక్కించుకొనుటకు మరియు పరిరక్షించుకొనుటకు తగినంత కృషి, శ్రమ అవసరమని మనం విన్నాం అయినప్పటికీ, అలాంటివి సాధించుటలో ఎన్నో అడ్డంకులు, అవరోధాలు ఉంటాయి.

అంతేగాక, మనం క్షమాపణను పొందినప్పటికీ మంచి మనస్సాక్షిని కలిగి ఉన్నప్పటికీ, పూర్తిగా నిర్దోషిగా ప్రకటింపబడినప్పటికీ, మన జీవితాలు ఎలాంటివి అంటే, ఈ రోజు నిలిచివుండి, రేపు పతనమయ్యే స్వభావం గలవి. కాబట్టి ప్రస్తుతం మనం భక్తిపరులుగా ఉన్నప్పటికీ, మంచి మనస్సాక్షితో దేవుని యెదుట నిలువబడినప్పటికీ మళ్ళీ మనం ప్రార్థించాల్సిందేమిటంటే, మనం వెనక్కి తిరగకుండా శోధనలకు గురి కాకుండా చేయమని ప్రార్థించాలి. అయినప్పటికీ, శోధన మూడు రకాలుగా ఉంటుంది – శరీరం ద్వారా కలిగేది, లోకం ద్వారా కలిగేది మరియు అపవాది ద్వారా కలిగేది. మనం శరీరంతో నివాసం చేస్తున్నాము, పాత ఆదామును మోస్తున్నాము, అతను మనలను అనుదినం కామంతో, లోభంతో, సోమరితనంతో, తిండిబోతుతనంతో, త్రాగుబోతు తనంతో, మోసంతో జీవించేలా ప్రలోభపెట్టి సాధిస్తాడు. అంతే గాక మన పొరుగు వారిని మోసం చేయుటకు, అధికమొత్తం లాభంపొందుటకు శోధిస్తాడు.

క్లుప్తంగా చెప్పాలంటే, అన్ని రకముల కీడు కోరికలు, స్వభావరీత్యా మనలో హత్తుకొని వున్నవాటిని మరియు సమాజం మనలను ప్రలోభపెట్టే ఉదాహరణలు మరియు ఇతరులను గురించి తరచుగా మనం వినేవాటిని, చేసేవాటిని, అమాయకపు హృదయాన్ని సహితం గాయపరచి, బాధకలిగించే వాటిని బట్టి కూడా శోధింపబడతాము.

రెండవది, లోకం, మాటచేత, క్రియచేత మనలను గాయపరుస్తుంది, కోపగించుకునేలా, అసహనానికి గురైయ్యేలా మనలను బలవంతంచేస్తుంది. క్లుప్తంగా ద్వేషం, అసూయ, శత్రుత్వం, విధ్వంసం, తప్పుడు విధానాలు, అపనమ్మకం, పగ, శపించడం, అవమానం, గర్వం, అహంకారం, పైపైనకనబడే గౌరవం, ప్రఖ్యాతి మరియు అధికారంలో కూడినదై, ఎవ్వరు తగ్గింపు గుణము కలిగి ఉండని స్థితి, అందరూ అధికార పీఠం మీదే కూర్చొని ఉండాలనే, అందరి దృష్టిలో పడాలనే తపన తప్ప ఈ లోకంలో ఏమి లేదు.

ఆ తరువాత వచ్చేది అపవాది, అన్ని వైపులనుండి మనలను రెచ్చగొట్టి ప్రలోభ పెట్టేది. విశేషంగా మనస్సాక్షిని మరియు ఆధ్యాత్మిక విషయాలలో కలవర పెట్టే విషయాలతో శోధిస్తాడు. అవేవనగా, మనలను విశ్వాసం, నమ్మకం మరియు ప్రేమనుండి దూరం చేసే విధంగా దేవుని వాక్యాన్ని, ఆయన మన పట్ల చేసిన కార్యాలను లెక్క చేయ్యకుండా, తృణీకరించేలా మనలను చేస్తాడు. అంతే గాక మనలను అపనమ్మకం, తప్పుడు భద్రత మరియు కఠిన హృదయులుగా చేస్తాడు లేదా మరో ప్రక్క దేవుని నిరాకరించుటకు, నిస్పృహకు గురైయ్యేలా, దైవ దూషణ చేసేలా మరియు లెక్కలేనన్ని షాక్ కు గురిచేసే విషయాలకై మనలను శోధిస్తాడు. ఇవి నిజానికి వలలు, గాలాలే. అవును, రక్తమాంసములతో గాక విషముతో కూడిన భయంకరమైన అగ్ని బాణాలను హృదయంలోకి వదలు తాడు అపవాది.

నిజానికి గొప్ప మరియు భయంకరమైన అపాయాలు శోధనలు ఇవి. వీటిని ప్రతి క్రైస్తవుడు భరించాలి, ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా ప్రతి గంట ఈ నికృష్టమైన జీవితంలో మనం ఉన్నప్పటికీ, వెంటాడి, వేటాడి నాశనంచేయుటకు అన్ని వైపులా దాడికి గురయ్యే స్దితిలో ఉన్నప్పటికీ, మనం బలహీనులమై చతికిల పడి పాపంలోకి, అవమానకరమైన స్దితిలోకి, అపనమ్మకంలోకి జారిపోకుండా దేవుడు కాపాడునట్లు

దేవునికి మొట్టపెట్టి ప్రార్థించేలా మనం కదిలింపబడతాం. అలాగాక పోతే, చిన్నశోధనను కూడా అధిగమించడం సాధ్యం కాదు.

ఆయన శోధనను ఎదిరించుటకు శక్తిని బలాన్ని ఇచ్చినప్పుడు, శోధనను పూర్తిగా తొలగించినప్పటికీ శోధనలోనికి తేకుండా కాపాడమంటే ఇది మనం శరీరంలో జీవిస్తున్నపుడు, అపవాది మన మీద కన్నేసి ఉన్నప్పుడు, ఎవ్వరు కూడా శోధనను, ప్రలోభాలను తప్పించుకోలేరు; మనం శోధనలను సహించాల్సిందే, మరో మార్గం లేదు; అవును, శోధనలకు ఆహుతి కాకుండా, పడిపోయి మునిగి పోకుండా కాపాడమని ప్రార్థిస్తాం.

శోధింపబడడం, శోధనకు లోంగిపోయి పాపం చేయుటకు ఎంతో తేడావుంది. అందరం తప్పక శోధింపబడతాము, అందరం ఒకే విధంగా కాకపోయినా, గాని మరికొందరు ఎక్కువ తీవ్రమైన శోధనకు గురవుతారు, మధ్యవయస్సు గలవారు లోకం నుండి శోధనలు ఎదుర్కొంటారు, ఆధ్యాత్మిక విషయాలలో తలమునకలైన వారు, బలవంతులైన క్రైస్తవులు అపవాదినుండి శోధనలు ఎదుర్కొంటారు. అయితే అలాంటి భావనలు మన చిత్తానికి వ్యతిరేకంగా ఉన్నంతవరకు, వాటిని మనం వదిలించుకోవాలి, వాటి వలన ఎవరికి ఏ హాని ఉండదు. ఎందుకనగా శోధింపబడుట లేదు అది శోధనకాదు. అయితే శోధన ప్రక్రియకు మనం అనుమతించి ఎదిరించకుండా, దానికి వ్యతిరేకంగా ప్రార్థించకుండా మన మీద ఆధిపత్యంకలిగేలా అనుమతిస్తే తప్పు.

కాబట్టి క్రైస్తవులమైన మనము నిరంతరం దాడికి గురవుతామని అనుదినం సిద్ధంగా ఉండాలి. అపవాది మనకు బహుదూరంగా ఉన్నాడని ఎవ్వరూ అజాగ్రత్తగా భద్రత కలిగి వున్నామనే భావనతో ఉందకూడదు గాని అన్ని వేళల అపవాది దాడిచేసే అవకాశముందని జాగ్రత్తపడి ఉండాలి. ఇప్పుడు నేను ఓపిక, సహనం, సుబుద్ధి, దయ, స్థిరమైన విశ్వాసం కలిగి ఉన్నప్పటికీ, అపవాది ఈ గంటలోనే నా హృదయంలోకి నేను తట్టుకోలేనంత బలమైన బాణాన్ని వదలుతాడు. ఎందుకంటే, ఒక శోధన అయిపోగానే మరో తాజా శోధన సిద్ధంగా ఉండేలా వాడు ఎన్నడు అలసిపోయి విశ్రమించని శత్రువు.

ఆ ప్రకారంగా, పరుగెత్తి ప్రభువు ప్రార్థనను చేతబట్టుట కంటే మరే సహాయం లేదా ఆదరణ లేదా హృదయంతరంగంలో నుండి ఈ విధంగా మాట్లాడాలి: ప్రియమైన తండ్రి, నన్ను ప్రార్థించమని ఆజ్ఞాపించావు, శోధనను బట్టి నేను పడిపోకుండ చేయుము. శోధనలు ఎదిరించి, చివరికి జయించానని గ్రహించేలా నీవు చూస్తావు.

అలాగాక, నీకునీవే నీ స్వంత తలంపులతో, సలహాలతో సహాయంచేసుకొనుటకు సాహసిస్తే, ఇంకా పరిస్థితి వికటించి అపవాదికి అలుసిచ్చినట్లవుతుంది. ఎందుకనగా వాడి తల సర్పంది. అది తల దూర్చగలిగితే, దాని శరీరం మొత్తం దానిలోకి దూరి పోగలదు. అయితే ప్రార్థన వాడిని ఎదిరించగలదు, వెనక్కి తరిమివేయగలదు.

## ఏడవ మరియు చివరి విన్నపము - కీడునుండి తప్పించుము, ఆమేన్.

గ్రీకు భాషలో ఈ విన్నపం ఈ విధంగా ఉంది– దుష్టుని నుండి తప్పించుము, మన ప్రధాన శత్రువైన అపవాదికి వ్యతిరేకంగా మన ప్రార్థనలన్నియు నిర్దేశించినప్పటికీ, అన్నింటిని వాడు గ్రహించ గలుగుతాడన్నట్టుగా, ఈ మాట కూడా అపవాదిని గురించే మాట్లాడుతుందని అనిపిస్తుంది – ఎందుకంటే మనం ప్రార్థించే ప్రతిదానిని అడ్డుకునేది వాడే: దేవుని నామం లేదా గౌరవం, దేవుని రాజ్యం, చిత్తం, మన అనుదినాహారం, సంతోషకరమైన మంచి మనస్సాక్షి మున్నగున్నవి.

కాబట్టి, చివరిగా, అన్నింటి సారాంశంగా ఇలా చెప్పగలము. ప్రియమైన తండ్రీ, మేము ఈ ఉపద్రవాలన్నింటిని పారదోలేందుకు సహాయపడుమని ప్రార్థిస్తున్నాము, అయితే, అపవాది రాజ్యంలో మనకు సంభవింపబోయే కీడులు కూడా అందులో చేర్చబడినవి – పేదరికం, అవమానం, మరణం, క్లుప్తంగా; బాధకలిగించే కష్టాలు, హృదయవేదనలు. వీటికి గురైన వారు భూమి మీద లెక్క లేనంత మంది ఉన్నారు. ఎందుకనగా అపవాది కేవలం అబద్ధికుడేకాకుండా, నరహంతకుడు కూడాను, వాడు నిరంతరం మన ప్రాణాల వెంట పడతాడు, మన శరీరాలను దురదృష్టంతో హానిచేయుటకు సమయం దొరికినప్పుడెల్ల వాడు తన కోపాన్ని మన మీద వెళ్ళ గ్రక్కుతాడు. వాడు తరచుగా మన మెడలను నలుగగొట్టుతాడు లేదా మానసిక సమతుల్యతను పోగొడుతాడు,

కొందరిని ముంచుతాడు, అనేకులను ఆత్మహత్యచేసుకొనేలా ప్రేరేపిస్తాడు, మరికొందరిని భయంకరమైన ఇక్కట్లకు గురిచేస్తాడు. కాబట్టి, భూమిమీద మనం చేయవలసిందేమి లేదు గాని అలాంటి బద్ద శత్రువుకు వ్యతిరేకంగా నిరంతరం ప్రార్థించాలి. ఎందుకనగా దేవుడు మనలను సంరక్షించకపోతే అపవాదినుండి ఒక గంట కూడా సురక్షితంగా ఉండలేము.

మనం ఆయననే వెదకి, ఆయన నుండే సహాయం పొందునట్లు, మన శరీర అవసరాల మీద ప్రభావం చూపే అన్నింటికై ఆయనకు ప్రార్థించాలని దేవుడు కోరుతున్నాడు. అయితే ఈ విషయాన్ని ఆయన చివర్లో పెట్టాడు: మనం సమస్త కీడునుండి కాపాడబడి విడుదల పొందాలంటే, దేవుని నామం మొదట మనలో పరిశుద్ధ పరచబడాలి, ఆయన రాజ్యం మనతో ఉండాలి, ఆయన చిత్తం నెరవేర్చబడాలి. ఆ తరువాత చివరిగా పాపం నుండి, అవమానం నుండి ఆయన మనలను కాపాడుతాడు. అదేగాక మనలను గాయపరచే సమస్యలనుండి కూడా కాపాడుతాడు.

ఆ విధంగా ప్రార్థించకుండా ఉండేందుకు సాక్ష్యం చెప్పకుండునట్లు దేవుడు మనమీదికి వచ్చే వ్యసనాన్నంతా మన ముందు క్లుప్తంగా ఉంచాడు. అయితే సమస్తం ఆమేన్ అనే దాని మీదే ఆధారపడి వుటుంది, అనగా, మన ప్రార్థన కచ్చితంగా దేవునికి వినబడిందని, ఆ విషయంలో సందేహంలేదని, మనం ప్రార్థించిన విధంగా జరుగునని నమ్ముతున్నాం. ఇది నిస్సందేహమైన విశ్వాసమే తప్ప మరోటికాదు. ఒకడు దేవుడు అబద్ధమాడజాలడని, ఆయన అనుగ్రహిస్తానని వాగ్దానం చేసాడని ఎరిగి ప్రార్థిస్తాడే గాని వ్యర్థంగా ప్రార్థించడు. కాబట్టి అలాంటి విశ్వాసం లేకుండ నిజమైన ప్రార్థన ఉండదు.

కాబట్టి, దేవుడు వారి ప్రార్థనను విని జవాబిస్తాడని సానుకూలంగా ముగించి తమ హృదయాంతరంగంలోంచి ఆమేన్ అని చెప్పకుండా ప్రార్థించేవారు, దీర్ఘకాలపు భ్రమలో ఉన్నారు. దేవుడు నా ప్రార్థన విన్నాడని నేను ధైర్యంగా ఎలా గుండగలనని సందేహంతో ఉన్నవారు, నేను పాపినని తలంచే వారు ఆమేన్ అని చెప్పజాలరు.

దీనికి కారణం, పరిశుద్ధ యాకోబు 1:6లో చెప్పినట్లు: "అయితే అతడు ఏ మాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను; సందేహించువాడు గాలిచేత

రేపబడి యెగిరిపడు సముద్రతరంగమును పోలియుండును, అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై తన సమస్త మార్గములయందు అస్థిరుడు గనుక ప్రభువు వలన తనకేమైనను దొరుకునని తలంచుకొనరాదు”. వారు దేవుని వాగ్దానాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదు గాని వారి స్వంత క్రియలను, అర్హతలను బట్టి దేవుని తృణీకరించి ఆయన అబద్ధ మాడతాడని, ఆయననుండి ఏమి పొందలేమని నిందిస్తారు.